

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 19, నవంబర్ 2023 16 పేజీలు


## ఎన్నికల విధుల.. నిర్వహణను పకడ్బందీగా చేపడుతున్నాం

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక



మహబూబాబాద్,నవంబర్18, ప్రభాతవార్త

ఎన్నికల విధులను పకడ్బందీగా చేపడుతున్నామని, ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు కూడా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర అసెంబ్లి

16లో..

## బిజెపితోనే అభివృద్ధి... సాధ్యం



వివరాలు 2లో..

- విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం
- ఉచితంగా అయోధ్య రాముని దర్శనాన్ని కల్పిస్తాం
- ఎంజిఎంకు వెయ్యి కోట్ల నిధులు అందిస్తాం
- వరంగల్ ఉమ్మడి జిల్లాలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం
- వరంగల్ సభలో అమిత్ షా



ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:

వరంగల్ జిల్లాలో ఎన్నికల వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది. శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా 4 గంటలకు వరంగల్‌కు చేరుకున్న కేంద్ర హోమ్‌మినిస్టర్ అమిత్ షా వరంగల్‌లోని విజయ సంకల్ప భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌మాతకి జై అంటూ అమిత్ షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. వరంగల్ కాకతీయుల రాజుల సామ్రాజ్యానికి కొలువైన వరంగల్ ప్రజలకు నమస్కరించి వరంగల్‌లో ప్రసిద్ధి మందిరాలు కలిగి వారసత్వ సంపద కలిగిన ఓరుగల్లు పోరుబిడ్డలకు నమస్కారాలు అన్నారు. మీ ఓటు భారతదేశం, తెలంగాణ భవిష్యత్‌పై ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతికి పరాకాష్టగా మార్చారు. మిషన్ భగీరథ, మియాపూర్ భూమిలో కుంబకోణం, కాళేశ్వరం ప్రాజెక్టు కుంబకోణం, మధ్యానికి ఎరులై రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పారిస్తుందన్నారు. మిషన్ కాకతీయలో 22వేల కోట్ల కుంబకోణం చేశారు. వారం రోజులు అయినా లెక్క తేలని కుంబ కోణాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. సర్దార్ పటేల్ పోరాటంతోనే నిజం నిరంకుశ పాలన నుండి భారతదేశం విముక్తి పొందింది. విమోచన

- జోరుగా ఎర్రబెల్లి ప్రచారం
- మంత్రి ఎర్రబెల్లికి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి, తొర్రూరు మండలాల్లో ఇంటింటి ప్రచారానికి ప్రజలు, మహి ళలు, యువకులు, బ్రహ్మారథం పడు తున్నారు. మంత్రి ఎర్రబెల్లి ప్రచా రాన్ని స్పీడు పెంచుతూ కార్యకర్తల్లో జోష్ పెంచు తున్నారు. పాలకుర్తి పల్లెలన్ని ఊరూరా వాడ వాడన మంత్రి ఎర్రబెల్లికి స్వాగతం పలుకుతూ ఎర్రబెల్లికే తమ మద్ద తంటూ జేజేలు పలుకుతున్నారు.



వివరాలు 2లో..

## పాలకుర్తిలో... కారు స్పీడు

శనివారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం లోని గుడిబండ, నాంచారిమడూరు, పెద్దమంగ్యతండా, టిక్యతండా, కేవ్లతండా, అమర్‌సింగ్‌తండా, దుబ్బతండ, హరిపిరాలలో ప్రచారం జోరుగా సాగింది. మంత్రి ఎర్రబెల్లికి పెద్ద ఎత్తున యువకులు బైక్ ర్యాలీతో, ఆడపడుచులు బతుకమ్మ భోనాలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా ఎర్రబెల్లికి స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంతో పాటు వివిధ పార్టీల నుండి ఎర్రబెల్లి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌కు మద్దతు పెలుకు తుండటంతో బిఆర్ఎస్ గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుంది. ఈ సందర్భంగా ప్రచార యాత్రలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని కేసిఆర్ ఆశీస్సులతో అన్ని రంగాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గత 35 ఏండ్లు మీ మధ్యనే ఉండి మీకు అందుబాటులో ఉంటూ పార్టీలకతీతంగా ప్రజల కష్ట సు:ఖాల్లో ఆపద సమయంలో ఆదుకున్నానని నియోజకవర్గంలోని

## ఈవీఎంల రెండో రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :


వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల పరిశీలకులు సవిన్ బన్సల్ బ్యాలెట్ యూనిట్‌లు, వివి ప్యాట్స్‌లు రెండవ ర్యాండమైజేషన్ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పీఓ అంకిత్ తో కలిసి నిర్వహించారు. జిల్లాలో మొత్తం 378 బ్యాలెట్ యూనిట్‌లు, 378 కంట్రోల్ యూనిట్‌లు, 424 వివి ప్యాట్‌లు పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లాలోని ములుగు నియోజకవర్గానికి చెందిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

16లో..

## చిన్నపార్టీలు ఏ మేరకు ఓట్లు చీల్చనున్నాయి

- తూర్పులో వేడేక్కిన రాజకీయం
- పోటా పోటీగా ప్రధాన పార్టీలలో చేరికలు
- అయోమయంలో పార్టీల నేతలు
- అభ్యర్థులకు తలనొప్పిగా మారిన కోవర్టులు

9లో...



# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజి తరువాయి :**

విమోచన దినోత్స వాన్ని గౌరవించడం లేదని విమ ర్శించారు. అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17నే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహి స్తుంద న్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజ ర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఓబీసీలలో కలుపుతామన్నారు. భద్రాచలం మండలంలో వస్త్రాలను సమర్పించడం విస్మరించి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి, కారు స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లో ఉందన్నారు. యువకు తీరని అన్యాయం చేసి టిఎస్‌పీఎస్ పేపర్ లీకేజి చేసిన బిఆర్ఎస్‌కు





తగిన బుద్ధి చెప్పాలన్నారు. లీకేజీతో యువత ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని విస్మరించారు. బిజెపికి అవకాశం ఇస్తే ఈ ఐదేండ్లలో రెండున్నర లక్షల ఉద్యోగాలు, యువతకు ఇస్తామన్నారు. ప్రవళిక, రహమత్ ప్రభుత్వం వల్లనే ఆత్మ హత్యలకు పాల్పడ్డారన్నారు. బిజెపి అధికా రంలోకి వస్తే దోపిడి దొంగల సొమ్మును కక్కించి ప్రభుత్వ ఖజానాకు మళ్లించి ప్రజలకు అందజేస్తా మన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు అనేక నిధులు సమకూర్చిన కేంద్రంపై నిందలు మోపడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరికాదన్నారు. రాహుల్ బాబా అండ్ కంపెని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు పదేండ్లలో రెండులక్షల కోట్లు ఇచ్చింది. బిజెపి తెలంగాణకు రెండున్నర లక్షల కోట్లు ఇచ్చిన ఘనత మనదే అన్నారు. ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటి, రోడ్లు, హైవే, మెట్రో, వందేభారత్ ట్రేను నరేంద్ర మోడి సర్కారు ఇచ్చిందన్నారు. వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రిని బిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. ఎంజిఎంకు ఒక్కపైస కూడా ఖర్చుపెట్టలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెయ్యి కోట్లతో ఎంజిఎంను అభివృద్ధి చేస్తామన్నారు. అయో ధ్యలో రామ మందిరం కావాలా వద్దా అని ప్రజలను అడిగారు. కాంగ్రెస్ పార్టీ రామ మందిరం కట్టకుండా 70 ఏండ్లుగా అడ్డు కుంద న్నారు. వచ్చే జనవరి 22న రాముని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నామని తెలిపారు. అయోధ్యరామ దర్శనానికి ఉచిత దర్శనం కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని దీమా వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని హామీద్‌షా వరంగల్ భారీ బహిరంగ సభలో ఆయన ప్రజలను కోరారు.

**గుండా రాజకీయాలను తరిమి కొడుదాం... వరంగల్ తూర్పు అభ్యర్థి ప్రదీప్‌రావు..**

వరంగల్ నగరాన్ని గుండా రాజకీయాల నుంచి



కల్పిస్తామన్నారు.

**బీసీలందరం ఏకం అవుదాం... పరకాల అభ్యర్థి డా.కాళీప్రసాద్...**

బీసీ ముఖ్యమంత్రి అనగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బయ పడుతున్నాయన్నారు. బీసీలందరు ఏకం అవుదామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోది హామి ఇచ్చారని తెలిపారు. రాభోయే రోజుల్లో బీసీ లందరం ఏకమై గెలుపు సాదిద్దా



కాపాడుకోవాలన్నారు. వరంగల్ విజయవాడ రాయలసిమాలా కావదన్నారు. ఆజంజాహీ మిల్, సెంట్రల్ జైలు భూములను అమ్ముకున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నన్ను ఆశీర్వదిస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పరిశ్రమను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బీఈడీ కార్మికులకు చైనేత మహిళలకు ఉపాధి అవకాశాలు

మన్నారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలందరు ఏకమై భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి బిజెపి ప్రభుత్వాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బిజెపి అభ్యర్థి కొండేటి శ్రీధర్, నర్సంపేట కంబంపాటి పుల్లారావు, కొండా లక్ష్మన్, ఎడ్ల అశోక్‌రెడ్డి తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గెలుపు కోసం కృషి చేయాలి

*రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు శనివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉందాటి సతీష్, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, స్థానిక నాయకులు ఎల్లయ్య, యాకయ్య, సోమయ్య, ఎండి యాకుబ్, సోమన్న, ఎర్రబెల్లి అనిల్, కుమార్, సంజీవ, రమేష్, స్వామి, సంపత్, నాసర్, కత్తి వెంకన్న, నర్సయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం శ్రీచైతన్య కళాశాలలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా పథకాలను ఈ మహాసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజవర్గంలో చేసిన అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా రసమయి బాలకిషన్‌కు టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహసభకు మానకొండూర్ నియోజకవర్గంలో నుండి సుమారు 50వేల మంది తరలిరానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు దేవా సతీష్‌రెడ్డి, రోడ్డ పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి, రుద్రారం సాయికుమార్, పిట్టల మధు, సామ్‌సన్, సందీప్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గంగుల రవి, రఘు, నెల్లి శంకర్, రాకేష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కారు స్పీడు

**మొదటి పేజి తరువాయి :**

తండాలను కేసిఆర్ ముందు చూపుతో తండాలన్నింటిని గ్రామ పంచాయతీలుగా చేశామని పాలకుర్తి ప్రజలు మంచి చెడులను ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు వలుస పక్షుల్లా వచ్చిపోతుంటారని నిత్యం పాలకుర్తి ప్రజల వెంటే ఉంటానని గత 15 సంవత్సరాలుగా మీ వెంటే ఉన్నాని దయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు విని ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు, బిఆర్ఎస్, కేసార్‌తోనే సాధ్యమని దయాకర్‌రావు వివరించారు. రైతు రాజ్యమే ద్యేయంగా సీఎం కేసిఆర్ రైతులకు 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని దీంతో పాలకుర్తిలో



ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగునీరు చెరువుల్లో నింపడంతో రెండు పంటలు పండుతున్నాయని గతంలో పాలకుర్తి బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయని మంత్రి దయాకర్‌రావు వివరించారు. సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన వినూత్నమైనటువంటి పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయా ప్రజలు ఆలోచించాలని దయాకర్‌రావు



అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని ధరణిని రద్దు చేస్తే రైతు ఎలా వస్తదని, కేవలం ఎన్నికల్లో గెలువడానికే కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలు మోసం చేసి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని 15 సంవత్సరాలు, పాలకుర్తి ప్రజలు తనను అక్కున చెర్చుకున్నారని నాల్గోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని దయాకర్‌రావు వివరించారు. అలాగే తన సొంత డబ్బులతో పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు



అందజేశామని ఈ సందర్భంగా వివరించారు. నిరుద్యోగ యువతలో స్కిల్స్ డెవలప్మెంట్ కోసం ఉచిత శిక్షణ ఇప్పించినట్లు ఎక్స్చేజ్ పార్కులో ఉద్యోగాలు కూడా ఇప్పించానని నియోజకవర్గంలో 22వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్ తన సొంత ఖర్చులతో ఇప్పించానన్నారు. రాభోయే రోజుల్లో రైతులకు ఎకరానికి 16వేలు రైతులకే కాక ఎవరు చనిపోయిన వారికి 5లక్షల బీమా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 36వేల రూపాయలు ఇప్పిస్తామని, రేషన్ బియ్యం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం ఇస్తామని హామి ఇచ్చారు. వృద్దులకు రెండు వేల నుంచి 4వేలు పెంచుతున్నామని, కోతుల బెడద నివారణ చర్యలు చేపడుతామని అన్నారు. త్రాగునీరు అందించానని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టానని అది ప్రజలు ఆలోచించాలని ప్రభుత్వ పథకాలే కాకుండా ఆపదలో వచ్చిన ప్రతి ఒక్కరిని ఆదుకున్నానా లేదా ప్రజలు ఆలోచించాలని దయాకర్‌రావు అన్నారు. ప్రచారంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంట ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ ఎన్.సుధాకర్‌రావు, మాజీ ఎంపి సీతారామ్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన

## -మణుగూరు డిగ్రీ కళాశాల

## ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :** విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన కల్పించాలని ప్రతి శనివారం డిగ్రీ కళాశాల విద్యార్థులను వాలంటీర్లుగా కళాశాలలకు పంపించి సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులను తొలి మెట్టు



కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు పంపి సేవా అంశాలపై పూర్తి అవగాహన కల్పిచడం జరుగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్‌కుమార్, అద్యాపకులు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖరీమ్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్‌రావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యార్థులకు అస్వస్థత

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :**



మండలంలోని అరుంధతీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఫుడ్ ఫాయిజన్‌తోపాటు అపరిశుభ్రమైన త్రాగు నీరు కారణంగా వాంతులు అయినట్లు చికిత్స తర్వాత వారి ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉండటంతో విద్యార్థులను ఆసుపత్రి నుండి ఇంటికి పంపించినట్లు తెలిపారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :** మణుగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం వాయిదా పడింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం విజయ్‌కుమారి అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున శాసన సభ ఎన్నికల దృష్ట్యా అధ్యక్షుల అనుమతితో సమావేశం వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.చంద్రమౌళి తెలిపారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ

**కరకగూడెం,ప్రభాతవార్త:**



కరకగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శాంసుందర్ రెడ్డి ఆద్వర్యంలో శనివారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 వ తేదీలోపు పంచాయితీలోని ప్రతి ఓటరుకు స్లిప్పులు అందజేసున్నట్లు తెలిపారు ఎవరికైనా ఓటరు స్లిప్పు అందక పోయిన పేరులో తప్పులు ఉన్నా తమను సంప్రదించాల సూచించారు..ఆయన వెంట పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**కరకగూడెం,ప్రభాతవార్త:**



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరకగూడెం పోలీసులు శనివారం సాయంత్రం కరకగూడెం సెంటర్ నుండి భట్టుపల్లి స్కూల్ వరకు సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు రాజకీయపక్షాలు,ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల రూల్స్ ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు..శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు..ఈ ఫ్లోగ్ మార్చ్ కరకగూడెం ఎస్ఐ రాజారాం ఆద్యర్యంలో కేంద్ర,రాష్ట్ర బలిదాల సహాయంతో నిర్వహించారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషిచేస్తాం

**అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త.**



పాఠశాలలో చదువుతున్న అంగ్ల తెలుగు మీడియం పదవతరగతి విద్యార్దులు నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీకృష్ణ అన్నారు.శనివారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్దుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో రెండు మీడియాలలో కలిపి 44మంది విద్యార్దులు విద్యనభ్యసిస్తున్నారని అందరి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని అన్నారు.విద్యార్దులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని,సెల్‌ఫోన్లకు టీవీలకు విద్యార్దులను దూరంగా వుంచాలని,పిల్లలను తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద చదివించాలని కోరారు.పాఠశాలలో ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్దులంతా హాజరు కావాలని తెలిపారు.విద్యార్దుల ప్రతిభా పాటవాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పదవతరగతి బోధించే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సమావేశంలో మల్లెలమడుగు పంచాయతీ వార్డుసభ్యురాలు దేవరపు యాకమణి,ఎస్ఎంసీ సభ్యురాలు సోలిపురం గీత కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమీనగర్‌లో ఓటరు స్లిప్‌లు పంపిణీ

**అశ్వాపురం,నవంబర్18,ప్రభాతవార్త.** ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలకేంద్రంలోని గౌతమీనగర్‌లో తహశీల్దార్ స్వర్ణలత ఓటరు స్లిప్‌లను పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 24గ్రామపంచాయతీలలో పోలింగ్ బూత్ లెవల్ ఆఫీసర్లు పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరరావు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ చక్రధరాచారి పాల్గొన్నారు.



## ఓటరు స్లిప్‌లు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :** ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణం, మున్సిపాలిటీలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 18 :** మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో మారుమూల గిరిజన గ్రామం బుగ్గలో పోకల్ స్ప్రే స్పెషల్ రౌండ్ దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దోమల నివారణకై సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, రవి, మీనా తదితరులు పాల్గొన్నారు.



# పాలకులకు గుణపాఠం చెప్పేవిధంగా ఓటును వాడుకోవాలి

**-తెలంగాణ ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం..**

**-ప్రజా ఉద్యమాల ప్రముఖుల పిలుపు**

**మల్హార్‌రావు, నవంబర్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మల్హార్‌రావు మండలం కొయ్యూరులో ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు మాట్లాడారు. లక్షలాది ప్రజల ప్రజాస్వామిక పోరాటం ద్వారా ఏర్పడిన తెలంగాణ ఉద్యమ అకాంక్షలను కాలరాసి, నిరంకుశ పాలనతో, అవినీతితో ప్రజల వనరులను దోపిడీ చేస్తూ, విద్యార్థులను, నిరుద్యోగ యువతను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర పైరులు గట్టిగా వ్యతిరేఖించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలంటే ప్రజలు పాలకులకు గుణపాఠం చెప్పేవిధంగా ఎన్నికలలో తమ ఓటును వాడుకోవాలని ప్రజా ఉద్యమాల ప్రముఖులు పిలుపునిచ్చారు. లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టిన తర్వాత తప్పు డిజైన్ వలన కాళేశ్వరం ప్రాజెక్టు ప్లిల్లర్లు కూలడం, 22లక్షలు ఉన్న కౌలు రైతులను గుర్తించకూడదన్న మొండి వైఖరి, టిఎస్‌పిఎస్‌సి నిర్వాకం, టీచర్లు మొదలుకొని అన్ని ప్రభుత్వ విభాగాలలో పోస్టులు ఖాళీగా పడి ఉండటం, వేలాది స్కూళ్లు బందుపడటం, రెండు బెడ్రూమ్ ఇండ్లు, దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి వంటి అనేక స్కీంల వైఫల్యం, కుటుంబాలను ధ్వంసం చేస్తున్న మద్యం, ఇవన్నీ ప్రభుత్వం యొక్క



పాలనా వైఫల్యాలకు ముఖ్యమంత్రి ఏకపక్ష ధోరణీకి పరాకష్టా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విమర్శించే ప్రజాసంఘాలను, ప్రతిపక్షాలను గొంతు నొక్కి అధికారులను నిపుణులను కూడా మాట్లాడినివ్వకుండా నిర్బంధ పూరిత వాతావరణంతో రాచరిక తరహా పరిపాలన కొనసాగుతున్నట్లు ఆరోపించారు. ఈకార్యక్రమంలో కర్ణాటక సమ్మయ్య, లింగమల్ల సడవలి రావు, మారుపెల్లి మల్లేష్, వావిలాల లక్ష్మణ్, సల్లగురుగుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో గ్యారంటీ పథకాల అమలు

**-కోనంపేటలో కాంగ్రెస్ ఇంటింటా విస్తృత ప్రచారం**

**మహాముత్తారం, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కోనంపేట గ్రామంలో సీనియర్ నాయకులు మడప సమ్మయ్య, వార్డు మెంబర్ మడప పోచయ్య ఆధ్వర్యంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కోనంపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో



ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ జడ్పీటీసీ చీడం బాపు, సీనియర్ నాయకులు మహాముత్తారం మాజీసర్పంచ్ తాటి లచ్చయ్య గౌడ్, మహాముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనియర్ నాయకులు తాటి పోచయ్య, గజ్జల తిరుపతి, బుర్రి నరసయ్య, చిటూరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రజాకర్, సేవపూరి రాజు, పుట్టల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు వారెంటీ లేదు

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి**

**పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీవి అడ్రస్ లేని పథకాలు అని, వారెంటీలేని పథకాలను నమ్మొద్దని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని ఆత్మకూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. మహిళ నేతలతో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేని ఆరు గ్యారంటీ పథకాలను



ప్రకటించిందన్నారు. వ్యారెంటీ లేని గ్యారెంటీ పథకాలను నమ్మొద్దని కాంగ్రెస్ మోసానికి బుద్ధి చెప్పాలన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రజల శ్రేయస్సు కు, రాష్ట్రాభివృద్ధికి ఎంతో ముందుచూపు ఆలోచనతో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రజా సంక్షేమ పథకాలు, పరకాల అభివృద్ధి ఎవరూ చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధించాలంటే ఎమ్మెల్యేగా ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగుల మేనిఫేస్టోలో పెట్టడం హర్షనీయం

**ప్రభాతవార్త- సుబేదారి:**

వికలాంగుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో చర్చించినందుకు నాయిని రాజేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన వికలాంగుల రాష్ట్ర విభాగం నాయకులు. హన్మకొండలోని విశాల్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు బొట్ల సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ. 4వేల నుండి 6వేల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, 2016 వికలాంగుల చట్టం పకడ్బందీగా అమలు, వికలాంగులకు బస్సుఫ్రీ, మరిన్ని అంశాలు చెర్చించినందుకు వికలాంగుల విభాగం రాష్ట్రనాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జి కీర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**మల్హార్‌రావు, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కొండం పేట గ్రామంలో శనివారం కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని, ఎలాంటి గొడవలు చేయకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఏదైనా గోడవలు జరిగినట్లయితే పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ క్లాసులు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**

కేయూ సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న తరగతులు ముందుగా ప్రకటించిన విధంగా డిసెంబరు 1 కాకుండా డిసెంబరు 11నుంచి ప్రారంభమై జనవరి 19 వరకు (40రోజులు) జరుగుతాయని, యూనివర్శిటీ విద్యార్థులు రూ.1000, ఇతర విద్యార్థులు, గృహిణిలు రూ.1500చెల్లించి దరఖాస్తును ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఇంగ్లీష్ విభాగంలో సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ కార్యాలయంలో డిసెంబరు 8వ తేదీలోపు సమర్పించాలని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని, సెంటర్ ఫర్ ఇంగ్లీష్, లాంగ్వేజ్ టీచింగ్ సంచాలకురాలు డాక్టర్ ఆర్.మేఘనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా సమితి సమావేశంలో చాడ వెంకట్‌రెడ్డి**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఎన్నికల అవగాహన పెట్టుకుందనిర పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రజా సమస్యలు పట్టని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గాల్లో పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు సమన్వయంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో సిపిఐ ప్రధాన భూమి పోషించిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళిపెల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రెబిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆద శ్రీనివాస్, మారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బంధీగా ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ఎన్నికల విధుల నిర్వాహణలో అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ న్నారు. శని వారం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజ వర్గాలైన వరంగల్ పశ్చిమ, వరకాల అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు ఈవీఎంలకు సంబంధించిన రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. హెచ్. ఎన్‌గోపా లక్ష్మణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఈవీఎం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటికి సంబందించి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవి శ్రీనివాసరావు, రాంప్రసాద రావు, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## మన భవిష్యత్తు మన చేతిలో ఉంది

**- ఓటుతో సమాధానం చెబుదాం**

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



తెలంగాణ ప్రజల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని అందరి సంక్షేమం కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్‌పెట్టే దిశగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అవినీతి అక్రమాలు భూకబ్జాలు, దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు రామ్‌చందర్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్బ రవి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న, లచ్చు, భాస్కర్, యూత్‌కాంగ్రెస్ నాయకులు రంజిత్, వంశీ, అఖిల్, సాయి, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్లో స్వయం పరిపాలన వేడుకలు

హసన్‌పర్తి, ప్రభాతవార్త



వరంగల్ మహానగరంలోని 66వ డివిజన్ హసన్‌పర్తిలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వహించి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థినిలు పట్టు చీరలను ధరించి నిజమైన టీచర్లుగా వ్యవహరిస్తూ ఆనందంగా గడిపారు. ప్రతి రోజు తమకు విద్యను బోధించే టీచర్లను అనుకరిస్తూ బోధించడం విద్యార్థులను ఆకట్టుకుంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ తరగతులకు సబ్జెక్టు వాయిసుగా బోధన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశం లో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులను తాము అనుభవించిన అనుభూతులను వివరించారు కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైనది

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైన ఆయుధమని, ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజాస్వామిక పద్ధతిలో సేవచేసే నాయకులను ఎన్నుకోవాలని ఇందుకు ఓటు విలువను ప్రతీ ఒక్కరు అవగతం చేసుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటుపై ప్రజలను చైతన్యం చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు వివిధ ప్రాంతాలలో గ్రామాలలో పర్యటించి ఓటు విలువను తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటు ఉన్న ప్రతీ వ్యక్తి ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు విద్యార్థులు ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్దేశించేది ప్రజాస్వామ్య వ్యవస్థను దీనికి ప్రధానమైనది ఓటు అని ఓటుకు ఎంతో శక్తి ఉందని దాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ప్రజలకు ఉందన్నారు. ఐతే ఓటరు ప్రలోభాలకు లొంగకుండా ఆలోచించి ఓటు వేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి భిక్షపతి శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జట్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉండటి సతీష్, పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీం ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :



ఈనెల 22, 26మధ్య తమిళనాడు, కరైకుడిలోని అన్నామలై యూనివర్శిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ టోర్నమెంట్ మహిళా టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో వరంగల్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్.పూజిత, ఖమ్మం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి కె.భవాని, బి. ప్రియాంక, జె.అశ్విని, ఎం.స్వప్న, ఖమ్మం డిఆర్ఎస్ డిగ్రీ కాలేజీ నుంచి కె.శ్రావణి, బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కాలేజీ నుంచి పి.శిరీష, కొత్తగూడెం టీఎస్‌డబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎం.కుసుమ, హన్మకొండ కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీనుంచి ఎ.చందన, ఆసిఫాబాద్ టీటీడబ్ల్యు ఆర్‌డీసీ నుంచి ఎ.సోంబాయి, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ నుంచి ఎ.మౌనిక, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి బి.సుజాత ఉన్నారు. వీరికి కోచ్‌గా విశ్వవిద్యాల వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కుమారస్వామి, మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల పిజికల్ డైరెక్టర్ కె.సునీల్‌రెడ్డి వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్సవాలు, కోలాహల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పర్వతగిరి లయన్స్‌క్లబ్ శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు, మేనేజ్మెంట్ స్కిల్స్ చాలా ముఖ్యమని, అవి పెరగడానికి పాఠశాలలో స్వయం పరిపాలన కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తుందని, చదువు అంటే ఒక పుస్తకాలు పట్టుకొని చదవడమే కాదు. ఎక్స్‌ట్రా ఆక్టివిటీస్, ఎక్స్‌ట్రా ఆర్డినరీ నైపుణ్యాలు పెంచుకోవడమే నిజమైన విద్య అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దాదాపు 40మంది విద్యార్థిని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి వాళ్ళ తోటి చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మెమెంటోలు ప్రధానం చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శారద విద్యాలయం ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు, డీఈవో, ఇతర అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధనోపకరణాలు, స్వయం అభ్యసన సామాగ్రితో చాలా చక్కగా తరగతులను నిర్వహించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తరగతుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతితో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కృషి పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ రోడ్‌షో విఫలం



**నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**
శుక్రవారం నర్సంపేటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన రోడ్‌షో విఫలమైందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక జాతీయ నాయకుడు రోడ్డు షోకు వస్తే పట్టుమని పదివేల మంది కూడా రాలేదని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్షీణించిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. రాహుల్‌గాంధీ మెనిఫెస్టో మాత్రమే చదివి వెళ్లాడు తప్పా కనీసం అభ్యర్థి పేరు కూడా ఉచ్చరించలేదన్నారు. నర్సంపేటలో నేను చేసిన పనుల్లో మిగిలిన పనుల గురించి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి జెండా తప్పా ఎజెండా లేదన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు కాని ఎందుకో చెప్పడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నర్సంపేట బహిరంగ వచ్చిన సందర్భంగా మీకు ఏం కావాలి అని అడిగి ఆ పనులన్నిటికి మంజూరి ఇచ్చాడని, విజన్ ఉన్న నాయకుడు కేసిఆర్ అని, నిత్యం ప్రజల మధ్య ఉండి కష్టసుఖాలు పంచుకునే నేను కావాలా లేదా టూరిస్టులాగా వచ్చి పోయే నాయకులు కావాలా తమరే తేల్చుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆలోచన చేసి తనకు అవకాశం కల్పిస్తే మిగిలిన పనులన్ని పూర్తి చేసి పట్టణాభిశృద్ధికి సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.




## ఓట్ ఫర్ డేవలప్మెంట్ అంటూ ప్రచారం నిర్వహించిన 10వ వార్డు కౌన్సిలర్



**నర్సంపేట, నవంబర్ 18, ప్ర4భాతవార్త**
ఓట్ ఫర్ డేవలప్మెంట్ అంటూ ప్రచారాన్ని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు. శనివారం నర్సంపేట శాసనసభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపె లక్ష్యంగా 10వ వార్డు పెద్ది గులాబీ దళంతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని వార్డులోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ పార్టీ చేసిన పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుతో మన నియోజకవర్గంతో పాటు మన యొక్క వార్డులోని ప్రతి గడపకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం అందింది. కావున ప్రతి ఒక్కరూ దానిని గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఇంటికి తిరుగుతూ చెప్పారు. ఈ కార్యక్రమంళక్ష బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, రాము, నాడం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, మానగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవిని కాపాడుకునేందుకు ఎంపిటిసిల పరుగో పరుగు

**చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**



రెండు పర్యాయాలు మండల సభకు గైర్హాజరైన ఎంపిటిసిలు మరోసారి ఇలానే జరిగితే పదవి పోతుందేమని ఎంపిటిసిలు మండల సభకు పరుగు పరుగును తరలివచ్చిన సంఘటన చెన్నారావుపేటలో నెలకొంది. చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బాదావతన విజేందర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఇందుకు అధికారులు ముందస్తుగా సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులకు సర్పంచ్‌లకు సమాచారం అందించారు. ఉదయం 11.30 గంటలకు సమావేశం కావాల్సి ఉంటుంది.

**గతంలో రెండు పర్యాయాలు వాయిదా...**
కాగా మండల సర్వసభ్యసమావేశం గతంలో రెండు పర్యాయాలు ఫోరం లేక వాయిదా పడింది. ఎంపిపితో పాటు కొద్ది మంది సభ్యులు, అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఇందుకు కావాల్సిన ఫోరం పూర్తి స్థాయిలో లేకపోవడంతో అధికారులు గత్యంతరం లేక వాయిదా వేశారు.

మూడోసారి అలా వచ్చి ఇలా వెళ్లారు....
కాగా ఉదయం 11.30గంటలకు ఎంపిపి బాదావత్ విజేందర్‌తో పాటు ఎంపిడివో భారతిలు సమావేశ మందిరంలో కూర్చున్నారు. వివిధ శాఖ అధికారులు సైతం హాజరయ్యారు. కాగా పంచాయతి రాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రాదేశిక సభ్యుడు వరుసగా మూడు సార్లు గైర్హాజరైతే వారు అనర్హులుగా పరిగణించబడుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న 11మంది ప్రదేశిక సభ్యులు పరుగో పరుగున తరలివచ్చి మండల సభకు హాజరయ్యారు. దీంతో మండల సభ నిర్వహించినట్లు అధికారులు తమ రికార్డులో నమోదు చేసుకున్నారు. కాగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి తీర్మాణాలు లేకుండా పోయాయి. దీంతో వచ్చిన ఎంపిటిసిలు సంతకాలు పెట్టి వెళిపోవడంతో సభ ముగిసినట్లు అధికారుల ప్రకటించారు. కనీసం తీర్మాణాలు లేకున్నా సమస్యలపై చర్చించకుండానే వెళ్లిపోయారు. జడ్పిటిసి పత్తినాయక్‌తో పాటు సర్పంచుల్లో మాత్రం కేవలం ఒకే ఒక లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ మాత్రమే హాజరయ్యారు. తప్పెట రమేష్ మాత్రమే హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది


**ఖానాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త**
ఖానాపురం మండలానికి చెందిన గొల్లపూడి లక్ష్మి-కృష్ణ కుమారుడు శివవీరప్రసాద్-జ్యోతిల వివాహ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి వదూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వైస్ చైర్మణ్ వేణుకృష్ణ, యూత్ అధ్యక్షుడు వడ్డె వెంకటేష్,



బొబ్బడి పూర్ణ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట జిల్లా ఆస్పత్రికి నెఫ్రాలాలిస్ట్ వైద్యుని నియమించాలి

**నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**



నర్సంపేట జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలాలిస్ట్ వైద్యుని నియమించాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా డిప్యూటీ వైద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట జిల్లా ఆసుపత్రి కావడం వలన డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వారికి తలెత్తే అనారోగ్య సమస్యలతో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి సంప్రదిస్తున్న తరుణంలో హాస్పిటల్లో సకాలంలో మందులు రాకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ హాస్పిటల్ ఆశ్రయించగలిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం మరియు నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు దయాలసిస్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతూ దయాలసిస్ డాక్టర్ కోసం వరంగల్ మరియు హన్మకొండ వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నర్సంపేట జిల్లా ఆసపత్రికి నెఫ్రాల లిస్ట్ వైద్యుడుని నియమించి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సకాలంలో పంపిణీ చేయాల్సిందిగా అధికారులను కోరారు.

## మూడో రోజు కొనసాగుతున్న మహా అన్నదానం



**నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్య శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో మొట్టమొదటి పుష్పాభిషేకం దివ్య పడిపూజ దాతలుగా తక్కల్లపల్లి లక్ష్మి చలపతిరావు, శ్రీలత యుగంధర్, భవాని శ్రీనివాస్ రావు, నీకు సాగర్ పావని, సౌజన్ ప్రణీత, కోమండ్ల రామాదేవి భూపాల్ రావు అభిరామ్ సహస్ర, బాదం విజయ్ వనిత హిందూ అనిల్ శివమణి శ్రీవల్లి అశ్రిత్ నిశాంత్‌లు పాల్గొనగా మహా అన్నదానంలో చకిలం కృష్ణమూర్తి శారద, చకిలం శ్రీకాంత్ సుప్రజా, బాదం విజయ్ వనిత అషు, నిష్షు, రాజేందర్ ప్రేమ, భూపతి శేఖర్ విజయలక్ష్మిల కూతురు సౌమ్య వెంకట రంగారావు దంపతుల వివాహం జరుగుతున్న రోజు, అఖిల్‌లు పాల్గొని ఆలయం నుండి నూతన వస్త్రాలను స్వీకరించి స్వామి వారికి అభిషేకంలో నైవేద్యాలు సమర్పిస్తూ మాలదర స్వాములకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖరం గుప్తా, భూపతి లక్ష్మినారాయణ, ఆకుల ప్రభాకర్, భరత్, శ్రీధర్, రాము, తదితర ఆలయ సిబ్బందితో పాటు మాలదార స్వాములు భక్తులు 800 మంది పైగా పాల్గొన్నారు.

## మానవ బాల్య అక్రమ రవాణా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మానవ, బాలల అక్రమ రావాణా, బాల్య వివాహాల నిర్మూలన గురించి కరపత్రాల ద్వారా ప్రచార అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన కొరకు సమాజంలోని ప్రజలందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల అనుమానం కలిగినా ఎక్కడ, ఎవ్వరైనా చిన్నారులకు బాల్య వివాహ ప్రయత్నాలు చేసినట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్‌కి సమాచారం అందించి ఆ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బియ్యపు గింజపై వరల్డ్ కప్

**చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**



బియ్యపు గింజపై ఓ కళాకారుడు క్రికెట్ వరల్డ్ కప్‌ను రూపొందించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన వరల్డ్ బుక్ఆఫ్ రికార్డు గ్రహిత కొదరుపాక జగదీశ్వర్ అనే వ్యక్తి ఇలానే పలు సామాజిక అంశాలను చిత్రీకరిస్తుంటాడు. ఇందులో భాగంగానే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వరల్డ్ కప్ ఉత్సాహం కొనసాగుతుంది. ఇందుకు జగదీశ్వర్ బియ్యపు గింజపై వరల్డ్ కప్‌ను రూపొందించారు. చూసిన పలువురు అతనియొక్క ప్రతిభను గుర్తించి అభినందిస్తున్నారు.

# వరదల్లో కూలిపోయిన కొండాయి బ్రిడ్జిని పునర్నిర్మిస్తాం

**ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మిస్తాం**

**పోడు రైతులకు పట్టాలు కేసిఆర్ పుణ్యమే**

**బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త : వరదల కారణంగా కూలిపోయిన కొండాయి బ్రిడ్జిని పునర్నిర్మిస్తామని బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, కొత్తూరు, చిన్నబోయిన పల్లి, ఏటూరునాగారం తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో ఇల్లు కొట్టుకుపోయి నిరాశ్రయులైన బాధితులకు మాడల్ కాలనీ నిర్మించి ఇస్తానని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటాలే తప్ప వరదల్లో నష్టపోయిన వారికి చేసిందేమి లేదన్నారు. వరద సహాయ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం చాలా మంది ప్రాణాలను కపాడిందని తెలిపారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో సీతక్క ఈ ప్రాంత ప్రజల కోసం సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసే ప్రయత్నం చేయలేదని, సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా అధికారులకు సమాచారం లేక వరదల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మా నాన్న బడే నాగేశ్వర్ రావు పోడు చేయించాడని, తండ్రి సమానులైన కేసిఆర్ పట్టాలిచ్చాడని, పోడు రైతులకు రైతు బంధు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసి అసువులు బాసిన బడే నాగేశ్వర్ రావు కూతరే మన బడే నాగజ్యోతని, ప్రజా సేవకోసమే పోటీలో ఉన్నారని అన్నారు. గిరిజనులకు సౌకర్యం కల్పించేందుకే ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో ఏజెన్సీ గిరిజన గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడం, గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూనూరి మహేష్, కాకుల మర్రి ప్రదీప్ రావు, పొదెం కృష్ణ ప్రసాద్, వలీయాబీ, మేడారం సమ్మక్క సారక్కల పూజారి కాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## హైవే పనులు.. అవస్థల పాలు..!

**-కందకాల మయంగా మారిన రోడ్డు వెడల్పు పనులు**

**-నిలిచిన రోడ్డు పనులపై అధికారుల పట్టింపేది ..?**

**-ఇలాంటి పనులను చేతబట్టిన కాంట్రాక్టర్‌కు మరికొన్ని రోడ్లు**

**-అధ్వానంగా మారిన హైవే రోడ్డు పనుల వైనం**

**-కోట్లు గుమ్మరించినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇబ్బందుల పాలు**



మేడారం, ప్రభాతవార్త : హైవే రోడ్డు పనులు ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. దీంతో ప్రయాణికులు రోడ్డు దాటాలంటేనే అవస్థల పాలు కావాల్సి వస్తుంది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన చందంగా పనులు చేసి రెండు నెలల కిందట నిలిపివేశారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో అధికారులు కూడా ఏమి అనడం లేదు. అదే ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులు అయితే ఎన్ని ఇబ్బందులు వస్తాయో అని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అంటున్నారు. కిలో మీటర్ పొడువు గల రోడ్డు వెడల్పు పనులను ఇంత నిర్లక్ష్యం చేస్తే రెండు నెలల సమయంలో పూర్తి కావాల్సిన రోడ్డు వెడల్పు పనులను ఆరు నెలల కాలంగా చేస్తుండెను. పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పనుల కోసం తీసిన కందకాలను పూడ్చకుండా వదలేశారు. నిత్యావసర సరుకుల కోసం వస్తున్న ప్రయాణికులు షాపుల వద్దకు వెళ్లాలంటే కందకాలు దాటపోయి కింద పడుతున్నారు. ప్రమాదకరంగా ఉన్నాయంటున్నారు. రోడ్డు పనులు నిలిచిపోతే సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీల్లో గల పలు గ్రామాల ప్రజలు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బ్యాంకులకు వచ్చే రైతులు, వైద్యం కోసం వచ్చే రోగులు, నిత్యం ప్రయాణికులతో రోడ్డు రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో తాడ్వాయిలోని రోడ్డు వెడల్పు పనులు అసంపూర్తిగా చేసి వదిలి వేయడం కందకాలు తవ్వడం ఈ పనులన్ని ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారింది. కోట్లాది రూపాయలను గుమ్మరించినప్పటికీ లక్ష్యం నెరవేరకుండా కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# నాగజ్యోతి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజెపి, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దు**

**ములుగు ఎన్నికల ఇంచార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**50 మంది కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు**



ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త : బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలని ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ గార్డెన్లో వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నాగజ్యోతికి కష్టసుఖాలు తెలుసని, ప్రజల మనిషిగా సేవ చేసేందుకు వస్తున్న ఆమెను గెలిపించుకోవాలని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ వంటి పగటి వేశగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. కేసిఆర్ పథకాలను, మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేయాలని, కారు గుర్తుకు ఓటు వేయమని చెప్పాలని సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి చైతన్యం చేయాలని, నాగజ్యోతిని కనీసం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తింపు వచ్చేలా కేసిఆర్ కృషి చేశారని, యువతీ యువకులకు ఉపాధి కల్పనకు పాటుపడుతున్నారని అన్నారు. సిఎం కేసిఆర్ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, ఈ నెల 24వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే కేసిఆర్ ప్రజాశీర్వాద సభకు పదివేల మందికి తగ్గకుండా హాజరుకావాలని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎమ్డీ. రహీమోద్దీన్‌తో పాటు 24 మంది, లక్ష్మీదేవిపేటలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ప్రమాద భరితంగా జాతీయ రహదారులు

**-ఏన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం**

**-గుంటలు పూడ్చిన ఏటూరునాగారం పోలీసులు**





ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త: ఏటూరునాగారం 163 జాతీయ రహదారి ఎక్కడ చూసినా గుంతల మయమై పూర్తిగా చెడిపోయింది. రోడ్డు చిన్నబోయినపల్లి నుండి వాజేడు వరకు చూసినట్లయితే భూమికి సుమారు పది ఫీట్ల ఎత్తు వరకు మట్టి పోసి రోడ్డు నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసి రోడ్ల పక్కన మట్టి కొట్టుకుపోయి సొరంగాలుగా మారాయి. ఏటూర్‌నాగారం వైజంక్షన్ నుండి వెళ్తుండగా జంపన్న వాగుపై నిర్మించిన మూడవ బ్రిడ్జిపైకి చూడటానికి బీటీ రోడ్డు బాగానే కనిపిస్తుంది. లోపల మాత్రం సొరంగం పడి కనిపించడం లేదని, పక్కన కోతకు గురై బీటి రోడ్డుకు లోపలికి కూడా సొరంగం పడి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా కోతకు గురై కనిపిస్తున్నాయని, అదేవిధంగా సైడ్ రోడ్డు ఎత్తుగా ఉన్నందుకు వాహనాలు పడిపోకుండా వేసిన చానల్స్ ఆ చానల్స్ చాటి మార్జిన్ వరకు రేగి చెట్లు పిచ్చి మొక్కలు రోడ్డుపైకి వచ్చి రోడ్డేమో ఇసుక లారీలు హెవీ లోడ్‌తో రావడంతో రోడ్డంతా గాడీలు పడి ఒకవైపు ముళ్ళ చెట్లు మరొకవైపు రోడ్డుపై పడిన గాడీల వల్ల ద్విచక్ర వాహన దారులు క్రిందపడి గాయాల పాలవుతూ ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిపోతున్న కనీసం తాత్కాలిక మరమ్మత్తులైన చేపట్టడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా రోడ్డు తయ్యారవ్వడానికి ఏ శాఖకు అందవలసిన ముడుపులు వారికి అందడంతో హెవీ లోడుతో వచ్చిన లారీల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిన ప్రాణాలు పోతున్న ఎన్‌హెచ్ అధికారులు నిమ్మకు నిరేతి _నట్లు వ్యవహరించడం సరికాదని అధికారులపై ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న బోయినపల్లి వద్ద గత రెండు రోజుల క్రితం ఇసుక లోడ్‌తో వస్తున్న లారీ బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద గుంతలో ఎగిరిపడి ఒకసారిగా స్టీరింగ్ ఊడిపోవడంతో లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి ప్రమాదం జరిగిది. ఇట్టి ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అధికారులు పట్టించుకోవడం లేదు అధికారుల తీరుపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-గుంతలు పూడిచిన పోలీసులు**

ఏటూరునాగారం మండల కేంద్రంలోని చిన్నబోయినపల్లి బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిపై స్థానిక సిఐ మండల రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ గంతులు పూడిపించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు చేస్తున్న మంచి పనులు చూసి ఆయా గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో రవికి డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త : కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకుడు రవి ధర్మరపు కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రవి ధర్మరపు "ఎన్ఆర్ ప్రాక్టీసెస్ ఇన్ ఎస్.సి.సి.ఎల్-ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ డిస్ట్రిక్ట్స్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య పి.అమరవేణి పర్యవేక్షణలో పూర్తిచేశారు. నరసింహుల పేట మండలంకు చెందిన డాక్టర్ రవి ధర్మరపు ప్రస్తుతం హన్మకొండ ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుడుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రవి ధర్మరపు ను అభినందించారు.

# సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే నాకే అవకాశం ఇవ్వండి

## పెద్దికి బ్రహ్మరథం పడుతున్న పట్టణ ప్రజలు

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే మరొక అవకాశం తనకే ఇవ్వాలని అలాగయితేనే పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్‌ద ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పట్టణంలోని 4, 5, 6 మరికొన్ని వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు పెద్దికి డప్పు చప్పుల్లు బతుకమ్మలు, నృత్యాలతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాలలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ప్రజలు అవకాశం కల్పించిన ఐదేండ్ల కాలంలో రెండున్నరేండ్లు కరోనా కష్టమే వచ్చిందని మిగతా రెండేళ్లలో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో సుమారు 250 కోట్లు నిధులు మంజూరి చేయించానన్నారు. డివైడర్ సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్‌ల పనులు పూర్తి చేశానని పాఖాల ఆడిటోరియం మాడల్



మార్కెట్, జంక్షన్‌ల అభివృద్ధి ఆసుపత్రుల అభివృద్ధి కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం సమవేశాల నిర్వా హణ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించానన్నారు. పట్టణ మంతా బగీరథ పథకంతో ఇంటగింటికి కనెక్షన్ ఇప్పించామని అదేవిధంగా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్, పట్టణంలోని పలు వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడు కాల్వల నిర్మాణం చేపట్టానన్నారు. ఇంకా ఎంతో అభివృద్ధి జరిగిప్పటికి ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే దిశగా ఒక విజన్‌తో ముందుకు పోతున్నానన్నారు. త్రాగునీటితో ఇబ్బందులు లేకుండా చేశానన్నారు. జిల్లా స్థాయి ఆసుపత్రి నిర్మాణంతో పాటు బస్తీ దావఖానలను నిర్మించానన్నారు. పట్టణానికి ఆనుకొని ఉన్న సర్వాపురం, ద్వారకపేట, కాకతీయనగర్ కాలనీల అభివృద్ధితో పాటు ఈ గ్రామాల శివారులో ఉన్న పంట పొలాలకు గోదారి జలాలను రప్పించానన్నారు. కరోనా కష్టకాలంలో పట్టణ ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా తన సొంత ఖర్చులతో ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సుమారు 900మందికి వైద్య సేవలు అందించానన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధితో పాటు నర్సంపేట పట్టణాభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టానన్నారు. రాభోయే రోజుల్లో అభివృద్ధే ద్యేయంగా ముందుకు సాగేందుకు కార్యచరణ ఏర్పాటు చేసుకున్నాన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే అభివృద్ధి జరగాలంటే మిగిలిపోయిన పనులు



పూర్తి కావాలంటే అది నాతోనే సాధ్యపడుతుందని మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించి రెండోసారి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల మాటలను పట్టించుకోకుండా మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. మరోసారి కేసిఆర్ సీఎం హైట్రిక్ కొట్టడం ఖాయమని నేను రెండోసారి గెలవడం తధ్యమని బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ ముగినాల వెంకటరెడ్డి, టిఆర్ఎస్‌ద పట్టణాధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, నాయకులు, రాయిడి రవీంద ర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, గోనె యువరాజు, రాణాప్రతాప్‌రెడ్డి, శీలం రాంబాబు, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, గొడిశాల అనిల్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బండి ప్రవీణ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# ప్రతి గడపలో సంక్షేమం ప్రతి ఊరిలో అభివృద్ధి

## అందరివాడు 'ఆరూరి' కావాలా.. పేదోళ్లను పొట్టన పెట్టుకున్న నాగరాజు కావాలా... ఆపద సంపదలో ఉన్న నన్ను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి... డప్పుచప్పుళ్ల నడుమ బతుకమ్మలు,మహిళల కోలాటాలతో ఆరూరికి ఘన స్వాగతం

*ఐనవోలు,నవంబర్18,ప్రభాతవార్త*

గడిచిన పదేళ్లలో మీ కష్టసుఖాల్లో,ఆపద సంపదలో,చావు బతుకుల్లో,పండుగ పబ్బంలో అందరివాడై అన్నిట్లో మీ ముందున్న అరూరి రమేష్ కావాలా...నక్సలైట్ పేర పేదోళ్లను ఎన్‌కౌంటర్ చేసి రక్తం చిందించి పొట్టన పెట్టుకున్న రక్త చరిత్ర కలిగిన వ్యక్తి నాగరాజు



కావాలా...ప్రజలు ఆలోచించాలని వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది అరూరి రమేష్ అన్నారు.శనివారం మండలంలోని నర్సింహులగూడెం,ముల్కలగూడెం,కొండపర్తి,వనమాలకనపర్తి,ఉడుతగూడెం,లింగమోరిగూడెం,రాంనగర్,ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. గ్రామ గ్రామాన డప్పుచప్పుళ్ల నడుమ బతు



కమ్మలు, మహిళల కోలాటాలతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది అరూరి రమేష్‌కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యాబై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ది చేయలేదు కానీ ఇప్పుడు మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రూపురేఖలు మారుస్తామని మాయమాటలు చెప్తున్నారని నమ్మి మోసపోతే గోస పడతారన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలతో మాయమాటలు చెప్పి కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే అక్కడి ప్రజలు గోస పడుతూ ఏ విధంగా చెప్తున్నారో చూస్తున్నారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మేనిఫెస్టోతో పాటు ప్రక టించని పథకాలను సైతం అమలు చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబీమా తరహాలోనే భూమిలేని పేదలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా, సన్న బియ్యం, రూ.4వందలకే గ్యాస్ సి లందర్, రూ.15లక్షల ఆరోగ్య భరోసా,సౌభాగ్య లక్ష్మి పేర 57 సంవత్సరాలలోపు ఉన్న మహిళలకు రూ.3వేలు, ఎస్సీ,బీసీ,ఎస్టీ పేదలపై ఉన్న అసైన్డ్ భూములను పట్టా చేసి పాసుపుస్తకం ఇచ్చి అమ్మకం,కొనుగోలు చేసుకునే విధంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే గృహ నిర్మాణం కోసం రూ.3లక్షలు,ఇ ంటి సల్దంలేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టసుఖాల్లో ఉన్న నన్ను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జిల్లా రైతు బంధు కో-ఆర్డినేటర్ ఎల్లావుల లలితయాదవ్, వైస్ ఎంపీపీ తంపుల మోహన్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, నందనం,దర్గా సొసైటీ వైస్ చైర్మన్లు తక్కలపల్లి చందర్ రావు, బాబు,సర్పంచ్‌లు కట్కూరి రాజమణి బెన్‌సన్,సునిత,పోలేపాక స్వర్ణరవి, బరిగెల ఆరోగ్యం,మారపల్లి వెంకట్‌రెడ్డి, బోయినపలి ల్లి శ్రీనివాస్ రావు,ఎంపీటీసీలు పోలేపల్లి సరిత శంకర్‌రెడ్డి, మెరుగు రాజేందర్, దామెర అనుష అనిల్, కద్దూరి రాజు, మండల నాయకులు మజ్జిగ జైపాల్,దుప్పెల్లి కొమురయ్య, విజయ భాస్కర్,పల్లకొండ సురేష్,గూబ అరుణ్ కుమార్, అబా ్బస్‌అలీ,బరిగెల సదా నందం, రాఘవులు, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

# నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

*పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలో ప్రచారం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పట్టణంలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారం,ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో పట్టణంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీను పిలుపునిచ్చారు.

# ఘనంగా కార్తీక మాసం పూజలు

*పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పూజలు శనివారం వేకువ జాము నుంచి ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు కోమల్లపల్లి సంపత్ కుమార్ శర్మ విశేష పూజలు నిర్వహించారు.ఈ అభిషేకంలో ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు,ఆలయ ఈవో,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మహా అన్నదాన కార్యక్రమం..**

పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదానం కార్యక్రమం జరిగింది.పట్టణానికి చెందిన డీజీ యోధ అధినేత కొక్కిరాల దీప్తి రాకేష్ రావు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం భక్తుల కోసం నూక రమ్య సతీష్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శివ కేశవులకు ప్రతికమన్నారు.కార్తీక మాసం విశేషమైందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఇంగిలి వీరేష్ రావు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియో గించు కోవాలని రాష్ట్ర కన్స్యూమర్ రాష్ట్ర కార్య దర్శి గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం నర్స ంపేట పట్టణం లోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య మరియు కన్స్యూమర్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కన్స్యూమర్ రాష్ట్ర కార్యదర్శి,స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,కళాశాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రిసోర్స్ పర్సన్‌గా హాజరైన బోనగాని రవీందర్ మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధంతో రాష్ట్రానికి మంచి సుపరిపాలన అందించే నీతి నిజాయితీ గల స్వచ్ఛమైన పరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి రాష్ట్రానికి మంచి నాయకులను అందించాలని కోరారు.అనంతరం కళాశాల సిబ్బంది, కళాశాల బాలికలచే ఓటరు చైతన్య కరపత్రాలను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వేచ్ఛ శ్రీసంస్థ నిర్వాహకురాలు మైస వసంత, కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్, లెక్చరర్లు రవీందర్, శ్రీనివాస్, ప్రవీణ్, సురేష్, మధు, రాజకుమార్, రాకేష్, మరియు కళాశాల బాలికలు పాల్గొన్నారు.

# చిన్నపార్టీలు ఏ మేరకు ఓట్లు చీల్చనున్నాయి?

**మొదటి పేజి తరువాయి :**

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో చిన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఏ మేరకు ప్రభావం చూపనున్నారో ఎవరి ఓట్లు చీల్చుతాయో అని మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఓ పక్క ఆయా పార్టీలోని ముఖ్య నేతలు, నాయకులు కార్యకర్తలు తెల్ల వారితే ఏ పార్టీలో చేరుతారనే అయోమయంలో ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నిద్రహారాలు మాని తలమునకలవుతున్నారు. ఈ రోజు ఓ ప్రధాన పార్టీలో చేరి ఆ పార్టీ కండువాలు కప్పుకున్న నాయకులు అతని అనుచరులు, కార్యకర్తలు రాత్రికి రాత్రే ఆయా పార్టీ అభ్యర్థుల బుజ్జగింపులతో మరుసటి రోజే వేరే పార్టీలో కండువాలు కప్పుకోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు సతమతమవుతున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలో వారి వారి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా చేరికలు జరుగుతున్నప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తూర్పు బిఆర్ఎస్‌లో అసమ్మతి వర్గాన్ని బుజ్జగించడం పెద్దతలనొప్పిగా మారిందని, ఇటీవల కార్పొరేటర్లు, ముఖ్యనేతల విషయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్ద జరిగిన బుజ్జగింపులే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. దీనికి తోడు తూర్పు కాంగ్రెస్‌లో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ నాయకత్వం బలపడడంతో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఊహించనంతగా పుంజుకోవడంతో బిఆర్ఎస్ అసమ్మతి వర్గంతో పాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్న కీలక నేతలు, నాయకులు, కార్యకర్తలు సొంతగూటికి చేరడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనికి తోడు తూర్పు నియోజకవర్గంలో బిజెపి చాపకింద నీరులా బిజెపి నాయకత్వం బలపడుతూ ప్రధాన రెండు పార్టీల ఓట్లు చీల్చి అనుకున్నంతా మెజార్టీ రాకపోయినా తూర్పులో కాషాయ జెండా ఎగుర వేయాలనే లక్ష్యంతో బిజెపి నాయకత్వం ముందుకు సాగుతున్నారు. రాజకీయాల్లో గెలుపుకు, ఓటమికి ఒక్కఓటే తేడా ఆ ఒక్క ఓటును ఇతర పార్టీలు చీలిస్తే గెలుపోటములు తారుమారవుతాయి. చాలా నియోజకవర్గాల్లో నువ్వా.. నేనా అన్నట్టు పోటీ ఉండడంతో ఈ సారి చిన్న పార్టీలు చీల్చే ఓట్లే ప్రధాన పార్టీల జాతకాన్ని మార్చే అవకాశం



లేకపోలేదు. ఈ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రకటించింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఇస్తున్నట్టు ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇటీవల వెల్లడించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు వైస్ షర్మిల పిలుపు మేరకు పరిమిత సంఖ్యలో ఓట్లు వేసే అవకాశం ఉంది. టిడిపి, వైఎస్ఆర్ ఈ రెండు పార్టీలు ఎన్నికల బరిలో లేకపోయినా ఓటర్లను కొంతమేరకు ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. ఇక టిడిపి సానుభూతి పరుల ఓట్ల కోసం అన్ని పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ టిడిపి ఒంటరిగా పోటీ చేస్తే కొన్ని ఓట్లు చీల్చే అవకాశం ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో టిడిపి పోటీకి దూరంగా ఉండడంతో ఆ పార్టీ సానుభూతి పరులు ఎవరికి మొగ్గు చూపుతారనేది ఇపుడు ప్రశ్నార్థకంగా మారింది. కొన్ని నియోజకవర్గాల్లో టిడిపి సానుభూతి పరులు, దివంగత నేత, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అభిమానులు ఓట్లు గెలుపు ఓటములను నిర్ణయించే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**జనసేన, బిఎస్పి గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయా..**

జనసేన పార్టీ ప్రస్తుతం బిజెపితో పొత్తులో ఉంది కాబట్టి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ వ్యాప్తంగా యువతలో పెద్దఎత్తున అభిమానులున్నారు. పవన్ చెప్పింది విని వీరిలో ఎంతమంది జనసేనకు ఓటేస్తారన్నది ప్రశ్నార్థకమే అయిన, నియోజకవర్గంలో పడే ఓట్లు మాత్రం సాధారణంగా మూడు ప్రధాన పార్టీల ఓట్లను సమానంగా చీల్చవచ్చు. సమర్థుడైన పోలీసు అధికారిగా, గురుకులాల కార్యదర్శిగా పేరు తెచ్చుకున్న ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ తన సర్వీస్‌కు రాజీనామా చేసి బిఎస్‌పి పార్టీ నాయకత్వ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాలతో పాటు తూర్పు నియోజకవర్గంలో కొంత మంది బిఎస్పీ సానుభూతిపరులు ఉన్నారు ఇప్పటి దాకా ఈ వర్గాలు అయితే అధికార బిఆర్ఎస్‌కు లేదంటే కాంగ్రెస్ పార్టీకో ఓటు వేస్తు వస్తున్నాయి. అయితే ఈ సారి ఆర్.ఎస్.ప్రవీన్ కుమార్ స్వయంగా పోటీ చేయడంతో పాటు మెజార్టీ నియోజకవర్గాల్లో తమ పార్టీ తరుపున అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయిస్తున్నాన్నారు. ఈ ఎన్నికల్లో బిఎస్‌పి పోటీ చేసే నియోజకవర్గాల్లో ఎవరికి నష్టం జరుగుతుంది, ఎవరికి లాభం జరుగుతుందో అని ప్రధాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు విశ్లేషించుకుంటున్నారు.

**సిపిఐ, సిపిఎం ఉనికిని తీసి వేయలేం..**

ఒకప్పుడు ప్రజా ఉద్యమాలతో ఓ వెలుగు వెలిగిన ఈ పార్టీలు ప్రస్తుతం కొన్ని పరిమిత స్థానాల్లోనే పోటీ చేస్తున్నప్పటికి, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలపై ప్రభావితం చేయగలిగే పరిస్థితి ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**ప్రధాన పార్టీలలో కోవర్టుల బెడద**

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థులకు ఓవర్టుల బెడద పొంచి ఉంది. పార్టీలో రాష్ట్రస్థాయి పదవుల్లో కొనసాగుతూ సమన్వయ కర్తలుగా ఉన్న సెకండ్ కేడర్ నేతలే ఈ చర్యలకు పూనుకుంటున్నారని పార్టీల్లో గుసగుసలు వినబడుతున్నాయి. దీంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. నాయకులు సొంతపార్టీలోనే ఉంటూ తమ అనుయాయులను ఇతర పార్టీలోకి పంపిస్తున్నారనే పంపిస్తున్నారనే ఆరోపణలూ బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకోసం పెద్దమొత్తంలో సదరు నేతల నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందుతున్నట్టు తెలుస్తోంది. ఇలాగైతే ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో గందరగోళం నెలకొని కోవర్టులను పెంచి పోషించిన వారే ఎవరి గొయ్యి వారు తీసుకున్నట్టేనని తెలుస్తోంది.

# ఎన్నికల నిర్మాహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**-జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా.హెచ్.ఎన్.గోపాలకృష్ణ**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఎన్నికల విధి నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. హెచ్.ఎన్.గోపాలకృష్ణ అన్నారు. శనివారం



హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్షరెన్స్ హాల్‌లో ఎన్నికల విధులకు సంబంధించిన వివిధ అంశాలపై మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. హెచ్ఎన్, గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన జరుగనున్న ఎన్నికలల్లో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు నిబంధనలు పాటిస్తూ మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ప్రతి మైక్రో అబ్జర్వర్ ఈ నెల 29వ తేదిన రిపోర్టు చేయాలని అన్నారు. ఎన్నికలు జరిగే 30వ తేదిన ఉదయం ఐదున్న గంటలకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు సరిగ్గా పనిచేస్తున్నాయని నిరాధరించేందుకు మాక్ పోలింగ్‌ను





నిర్వహించా లన్నారు. యాభై శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరుగుతుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు ప్రతి అంశాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఈవో డా. అబ్దుల్‌హై, వరంగల్ పశ్చిమ, పరకాల, హుస్నా బాద్, హుజురాబాద్, భూపాలపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, నియోజకవర్గాల మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం న్యూడెమోక్రసీ పోరాటం

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

నిత్యం పేద ప్రజల కోసమే సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ తన పోరాటాలు కొనసాగిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కె గోవర్ధన్, మండల వెంకన్న అన్నారు. గూడూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వారు మాట్లాడారు. లక్షలాది ఎకరాల పోడు భూములను, బంజరు భూములను పేదలకు పంచిన చరిత్ర ఎన్డీ పార్టీకి ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల విద్య వైద్య ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అనేక ఉద్యమాలు కొనసాగించామన్నారు. అనేకమంది ఈ ప్రాంతంలో తమ రక్తం చిందించారన్నారు. నక్సల్స్ పేరుతో భూటకపు ఎన్‌కౌంటర్లు చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయించి జైళ్లపాలు చేసార న్నారు. మానుకోట నియోజక వర్గం నుండి ఎన్డీ అభ్యర్థి భట్టు బిన్నమ్మను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌని ఐలయ్య, అనురాధ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## దయన్న గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

*పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి పట్టణకేంద్రంలో దయన్న గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో బూత్ ఇన్‌చార్జి మండల సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ ముందుకు సాగుతున్నారని, పార్టీ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ల తున్నామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- దయన్నగెలుపుకు దివ్యాంగులు ప్రచారంలో పెద్దసంఖ్యలో పాల్గొనాలి..:**

పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ప్రచారంలో ఆయా గ్రామాల్లోని దివ్యాంగులు పెద్దఎత్తున పాల్గొనాలని సంఘం కోరుతున్నట్లు తెలిపారు.

## కార్తిక మాస ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 26న నిర్వహించు కార్తీక పౌర్ణమి గిరిప్రదక్షిణ, లక్షదీపోత్స వం అఖండజ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్స వాల వాల్‌పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో కార్యాలయంలో ఈవీఎంల కేటాయింపు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం ఈవీఎంల కేటాయింపు ప్రక్రియ జనరల్ అబ్జర్వర్ కె.రాజమణి, రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణలు అభ్యర్థుల సమక్షంలో నియోజక వర్గ పరిదిలోని 277పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్స్‌లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

*జఫర్‌గడ్, నవంబరు 18 ప్రభాతవార్త :*




ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వయోజనులందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కలెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, జిల్లా ఎలక్షన్ కమీషన్‌ల ఆదేశానుసారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని గాంధీ చౌరస్తాలో శనివారం కళాజాత నిర్వహించారు. ఓటుహక్కు వినియోగం గురించి మాట, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా బెదిరింపులకు భయపడకుండా స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటుతోనే భవితవ్యం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పిన్నమల్ల సాంబయ్య, గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎడవల్లి విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిగ్నల్ పాయింట్ లేక గిరిజనుల అవస్థలు

*తరిగొప్పుల, నవంబరు 18 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని జాల్బాయి తండా గ్రామపంచాయతీ పరిసర తండాలలో సెల్‌టవర్ సిగ్నల్ లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పథకాలు, ఆధార్ చేర్పులు, మార్పు, ఓటిపి తదితర అవసరాలు అందుకోవాలంటే మొబైల్ ఇంటర్నెట్ అవసరం తప్పనిసరి అయ్యింది. కానీ జాలుబాయి తండా, మాన్సింగ్‌తండా, భోజ్యతండా, బొత్తలపర్రె గ్రామాల ప్రజలు మొబైల్ సిగ్నల్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై జాలుబాయి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సభావత్ కాళీ, పాలకవర్గం ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికై స్తానిక శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వద్ద బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి అధికారులకు విన్నవించుకుంటూ శనివారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, జీపీ సెక్రటరీ రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన సదస్సు

*జనగామ, నవంబరు 18 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలోని శుభాంజలి మండల సమాఖ్య కార్యాలయంలో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్, డీపీఎం అనిల్, సీసీ శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏఈవో శైలజ, వీఓఏలు తహర, స్వాతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు హాజరయ్యారు.




# బాలసదన్ చిల్డ్రన్స్‌హోం సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

*జనగామ టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త :*




బాలికలు బాగా చదువుకుని భవిష్యత్‌లో వారి అభివృద్ధికి బాటలువేయాలని జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆకాంక్షించారు. శనివారం జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ పట్టణంలోని బాలాసదన్ చిల్డ్రన్స్ హోంను సందర్శించారు. ఈసందర్భంగా బాలసదన్‌లోని బాలికలు తీసుకుంటున్న ఆహారం, వసతులు ఏవిధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బాలసదన్‌లోని బాలికలకు మంచి అలవాట్ల గురించి, బయటి వ్యక్తులు ఇచ్చిన ఏ పదార్థములు తీసుకోవద్దని, దాని వలన వచ్చే ఫలితాలు చెడుగా ఉంటాయని వారికి తెలియచేశారు. బాలికలు బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. టైం సెన్స్ ఉండాలని, చెడు అలవాట్ల గురించి మాట్లాడుతూ చిన్న చిన్న దొంగతనాలు భవిష్యత్‌లో పెద్ద నేరాలు అవుతాయని సూచించారు. బాలికలు పెద్దలపట్ల, ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్‌తోపాటు బాలసదన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కె.స్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన ఆంబోతుకు అంత్యక్రియలు

**- విషాదంలో గ్రామస్తులు**

*చంద్రుగొండ, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని మంగయ్యబంజర్ గ్రామంలో శుక్రవారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఆంబోతు ఇస్లావత్ పెద్దరాయుడు అనే రైతు ఇంటి వద్ద మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... మండలంలోని గానుగపాడు గ్రామానికి చెందిన కుంజా కన్నయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గత 15



సంవత్సరాల క్రితం గ్రామంలోని ఆంబోతు లేకపోవడంతో కన్నయ్య గుర్తుగా ఓ లేగదూడను వదిలారు. అదే గ్రామానికి ఆనుకొని ఉన్న మంగయ్య బంజర్ గ్రామానికి చేరుకొని ఉంటూ జీవిస్తుంది. ఆరోగ్య రీత్యా శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గ్రామంలోని ఇస్లావత్ పెదనద రాయుడు అనే రైతు ఇంటి వద్ద తుదిశ్వాస విడిచినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయాన్నే గ్రామంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా మృతి చెందిన ఆంబోతును ట్రాక్టర్‌పై ఊరేగింపుగా మేళతాళాలు, డీజే సౌండ్లతో ఊరేగింపు చేస్తూ గ్రామంలోని మహిళలందరూ భక్తి శ్రద్దలతో బిందెలతో నీళ్లు పోసి కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమ చల్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆంబోతు గ్రామంలోని ఉండటం వల్ల ఎంతో కలిసొస్తుందంటూ పంటచేలలో తిరుగుతూ మేస్తున్న పంట చేలు పుష్కలంగా పంటలు పండుతాయని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలు సరిగా పండకపోయినా మంగయ్య బంజర్‌లో మాత్రం పంటలు పుష్కలంగా పండేయంటూ చెప్పున్నారు. ఏదిఏమైనా సరే ఆంబోతు చనిపోవడం బాధాకరమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అందరూ కలిసి అంత్యక్రియలు జరిపించారు.

# ముస్లింల సమస్యల పట్ల కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదు

**-పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం**

నేలకొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్తః



ముస్లింల సమస్యలను పరి2ష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు చిత్తశుద్ది లేదని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం నేలకొండపలి ్లలోని శ్రీసీతారామ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లీమ్ మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముస్లీమ్‌లు అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే ముస్లీమ్‌లు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని కులాలు, మతాలను దగ్గరకు తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ముస్లీమ్ రిజర్వేషన్‌లపై ఎందుకు కోర్టుకు పోలేదని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకే కాదు రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కూడా ముస్లీమ్ సోదరులు అందరూ కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా ఉండాలని ఆయన చెప్పారు. నేలకొండపలి ్ల మండల కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్.ఖాజామియా అధ్యక్షతన జరిగిన ఈ సభలో స్దానిక ఎంపిపి వజ్జ రమ్య, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా, మండల నాయకులు సాధిక్, రహీమ్, ఖలీమ్, ఎస్‌కే.జమాల్, ఎస్‌కే.మీరా, ఎస్‌కే.సుబాని మియా, సైదులు, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పనిచేసిన వారిని ఆదరించండి





- కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి
- కపట నాటకాలు కల్లబొల్లి మాటలకు మోసపోకండి
- కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం
- నేను చేసిన అభివృద్దే మళ్లీ గెలిపిస్తుంది... ఎమ్మెల్యే వనమా ధీమా
- గ్రామ గ్రామాన బీఆర్ఎస్‌కు జై కొడుతున్న ప్రజలు

చుంచుపల్లి, నవంబర్ 18 – ప్రభాతవార్త: కేసీఆర్ చల్లని పాలనలోనే ప్రజలకు పాటు రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉందని పనిచేసిన వారిని ఆదరించాలని కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కపట నాటకాలు కల్లబొల్లి మాటలతో ఓట్ల కోసం వచ్చే వారి వలలో పడి మోసపోవద్దని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని విద్యానగర్, రాంనగర్, బాబూక్యాంప్, ఎన్‌కేనగర్, రామాంజనేయ కాలనీలలో వనమా పార్టీ శ్రేణులతో కలిసి విస్త్రతంగా ప్రచారం చేశారు. తొలుత వనమా వెంకటేశ్వరరావు విద్యానగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్‌షో నిర్వహించగా భారీ ఎత్తున ప్రజల హాజరై ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో కార్యకర్తలు, నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వనమాకు పెద్ద ఎత్తున మద్దతు లభించిందని, ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా కృషి చేశానని, ప్రజలు నేను చేసిన అభివృద్దిని చూసే మరోసారి ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధిజరగాలంటే తనను ఆశీర్వదిస్తే గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీపీ బదావత్ శాంతి,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లి మత్స్య శాఖ సహకార సంఘంలో భారీ అవినీతి

- అమాయక సభ్యులను మోసం చేసి గుత్తేదారులతో చేతులు కలిసిన మత్స్య శాఖ అధ్యక్షుడు
- పంచాయతీకి సంవత్సరానికి 2, 3 లక్షలు కడుతున్నామంటూ నిధులు దాటవేత
- గ్రామ మత్స్యశాఖ సహకార సంఘం నిధులు ఎవరి జేబులోకి వెళ్లుతున్నాయి?
- మత్స్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వాల నమోదు
- అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న స్థానికులు



బోనకల్, నవంబర్ 18, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల వారికి జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆయా గ్రామ పరిధిలో గల మత్స్య శాఖ సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. కానీ కొంతమంది మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు దళారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అమాయక సభ్యులను నిండా ముంచి అడ్డదారిలో ఆదాయం గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, మత్స్యకారుల అమాయకత్వం వారికి బాగా కలిసి వస్తుంది. సొసైటీలకు ఎంతోకొంత ముట్టజెప్పి గుట్టు చప్పుడు కాకుండా దళారీలతో కుమ్మక్కై తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే.. స్థానిక మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో శనివారం గ్రామ పరిధిలో గల చెరువులో మత్స్య శాఖ సహకార సంఘంలో మొత్తం 39 మంది సభ్యులు ఉండగా అందులో ఇద్దరు చనిపోవడం జరిగింది. ప్రస్తుతం 37 మంది సభ్యులతో సహకార సంఘం నడుస్తూ ఉంది. ఈ సంఘానికి అధ్యక్షుడిగా ఆకం శ్రీనివాసరావు, సదరు గుత్తేదారునితో కలిసి కొంతమంది బయట వ్యక్తులను తీసుకుని వచ్చి గ్రామ పరిధిలోని గల చెరువులో చేపలను పట్టిస్తున్నారని అదే గ్రామానికి చెందిన స్థానికులు తెలియజేశారు. వాస్తవానికి మత్స్య శాఖ నిబంధన మేరకు మత్స్యశాఖ సంఘం వారే చేపలు పట్టుకుని వాటిని విక్రయించి ఆదాయం పొందేందుకు ప్రభుత్వం వారికి 4 చక్రాలు, 2 చక్రాల వాహనాలతో పాటు చేపలను భద్రపరుచుకునేందుకు ఐస్ బాక్స్‌లు, కంప్యూటర్ కాటాలను వారికి ఉచితంగా అందజేయడం జరిగింది. కానీ కొంతమంది సభ్యులు వాహనాలను అమ్ముకుని సంఘటనలు లేకపోలేదు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను వారే పెంచుకుని జీవనోపాధి పొందాల్సి ఉంది. కానీ పెద్దబీరవల్లి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు మాత్రం ఏకంగా చెరువును తీసుకుపోయి గుత్తేదారి చేతిలో పెట్టి అతని నుంచి ఆర్థికంగా లబ్ది పొందుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం చెరువులను వాటి హక్కులను పంచాయతీలో విడదీసి మత్స్య శాఖ సహకార సంఘాలకు అప్పజెపుతూ జీఓ కూడా జారీ చేయడం జరిగింది. కానీ గత నాలుగేండ్లుగా పెద్దబీరవల్లి మత్స్యశాఖ సహకార సంఘం నుంచి ప్రతి సంవత్సరం రెండు నుంచి మూడు లక్షల వరకు గ్రామ పంచాయతీకి అందజేస్తున్నట్లు మత్స్య శాఖ సహకార సంఘంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వారు కూడా సభ్యులుగా ఉన్నారంటూ గుసగుసలు వినిపించగా మరి వారికి సభ్యత్వం ఏ విధంగా వచ్చి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ :**

పెద్దబీరవల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు ప్రతి సంవత్సరం పంచాయతీకి రెండు నుంచి మూడు లక్షలు చెల్లిస్తున్నట్లు వస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని చెరువులు గ్రామ పంచాయతీ నుంచి ఫిషరింగ్ అధికారుల పరిధిలోకి వెళ్లడంతో తాము వారి దగ్గర నుంచి ఏ విధమైన డబ్బులు వసూలు చేయడం లేదని వివరణ ఇచ్చారు.

**మత్స్య శాఖ జిల్లా అధికారి అంజనేయులు వివరణ :**

పెద్దబీరవల్లి మత్స్య పరిశ్రమ సహకార సంఘం సభ్యులు చేపలు పట్టకుండా బయట వ్యక్తులను తీసుకొచ్చి శాఖ అధ్యక్షుడు ఆకం శ్రీను, దళారులు వచ్చి చేపలు పడుతున్నారని తనకు కొంతమంది ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, ఈ ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణమే వారికి షోకాజ్ నోటీసులు పంపిస్తామని అంజనేయ స్వామి తెలిపారు.

## నేడు కొత్తగూడెంలో కేటీఆర్ రోడ్ షో



కొత్తగూడెం, నవంబర్ 18 – ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు కొత్తగూడెంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఆయన ప్రసంగించనున్నారు. కొత్తగూడెం పాలకేంద్రం నుంచి ఎంజీరోడ్ మీదుగా రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ఎత్తున రోడ్ షో ఉంటుందని, వేలాది మంది ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**-కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని కొత్తపేట, జగదీష్ కాలనీ ఏరియాలలో మిత్రపక్ష కూటమి కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను గురించి ఆరు గ్యారెంటీల వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు కలిగే ఉపయోగాల గురించి వివరించారు. తెలంగాణ వస్తే చదువుకున్న యువతకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న తల్లిదండ్రులను వదిలి ఉద్యమంలో చురుకుఐన పాత్ర పోషిస్తూ తమ ప్రాణాలను బలిచ్చి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో, ఆత్మ బలిదానాలు వారి తల్లిదండ్రులకు కడుపు కోత తెప్పించింది తప్ప, ఎటువంటి ఉద్యోగ భర్తీలు జరగలేదని అన్నారు. పోటీ పరీక్షలు ఈ పదేండ్ల కాలంలో సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి వయో పరిమితి కూడా దాటిపోయిందని అన్నారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే సగం సగం పథకాలు కూడా పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డ్ ఇవ్వక ఇవ్వలేని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పథకాన్ని కూడా నిరుద్యోగులకు దక్కలేదని అన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి చదువుకున్న మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు నాగ సతీస్, టీడీపీ నాయకులు ఎస్కే అజీమ్, కొడాలి శ్రీనివాస్, కొడాలి చంటి, అబ్బినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, భూక్య వీరన్న, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, రాసమళ్ల రాము, ధారా తరణిమిత్ర, శీలం రామ్మో హన్‌రెడ్డి, మాగాపు రాజు, బొంత రమణ, అనసూర్య పాల్గొన్నారు.






## మున్సిపల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా దుగ్గేన స్వామి**

**-ఉపాధ్యక్షులుగా బండి శ్రీనివాస్**

*భూపాలపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త*





భూపాలపల్లి మున్సిపల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా దుగ్గేన స్వామి, ఉపాధ్యక్షుడుగా బండి శ్రీనివాస్, కార్యదర్శిగా వేల్పుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా రాసురి శ్రీనివాస్, కోశాధికారిగా వీర్నేని ప్రత్యూష, కార్యనిర్వహక సభ్యులుగా చిన్నేపల్లి శ్రీనివాస్, బరిగెల ఏకమ్, భూపల్లి నారాయణ, మేకల కుమారస్వామి, ఎండి కరీముల్లాఖాన్, పాగే రాజశే ఖర్‌లు టిఎన్‌జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి, కార్యదర్శి దశరథరావు ఆద్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.

## తప్పిపోయిన మతిస్థిమితం లేని యువతి

*పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని ముడేతుల తండా గ్రామానికి చెందిన జాటోతు బిచ్చ ఒక మతిస్థిమితం లేని అమ్మాయి జాటోతు శిరీష(16) శుక్రవారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పర్వతగిరి పోలీస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవలనే గుండు చేయించుకొని, తల వెనుక వైపు పాత గాయాలతో, మెడలో ఒకటి ఎరుపు, నలుపు దారాలు ఉన్నాయి. అమ్మాయి మాట్లాడలేదు. ఇంటిలో నుండి వెళ్లిన సమయంలో బ్ల్యూ చుడిదార్, బ్లాక్ పాయింట్ వేసుకొని ఉందన్నారు.

## ఎటువంటి చర్చ, తీర్మానాలు లేకుండా ముగిసిన పర్వతగిరి మండల సర్వసభ్య సమావేశం



*పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి లునావత్ కమల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి చర్చ, తీర్మానాలు లేకుండా ముగించారు. అధికారులు తమ శాఖల ముఖ్య నివేదికలను ప్రజా ప్రతినిధులు ముందు ఉంచారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపిటిసిలు బొట్ల మహేంద్ర, మట్టపల్లి లావణ్య, భూక్య భాస్కర్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ఓటు ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ

*భూపాలపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త*



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో పౌరులందరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి మందల రవీందర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బాలశౌరెడ్డి అధ్యక్షతన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు రాంధన్, హేమలత పర్యవేక్షణలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి ఆదునిక యుగంలో పౌరులందరూ సమస్యల పట్ల సామాజిక మాద్యమాలలో మాత్రమే స్పందిస్తూ ఓటు హక్కు వినియోగించుకోవటం అనే సామాజిక బాద్యతను విస్మరిస్తున్నారని, ఆ బాధ్యతను తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు గుర్తు చేసి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోనేలా చూడాలని కోరారు.

## పరకాల సెగ్మెంట్‌లో అభివృద్ధి ఏది?

**-జిల్లా సాధన సమితి అధ్యక్షులు పిట్ట వీరస్వామి**

*పరకాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సభలో అభివృద్ధి చేశానని ప్రగల్భాలు పలికిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి ఏదని అమరవీరుల జిల్లా సాధన సమితీ అధ్యక్షుడు పిట్ట వీరస్వామి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రజలు, న్యాయవాదులు, వ్యాపారుస్తులు, కుల సంఘాల నిరసనలతో పరకాల ఆర్డిఓ కార్యాలయం వచ్చిందని అన్నారు. పరకాల ప్రాంతం జనాల ఉద్యమాన్ని తట్టుకోలేక పరకాలను మూడు ముక్కలు చేసి ఇది ఆర్డిఓ ఆఫీస్ అంటూ పునర్ స్థాపన చేశారన్నారు. ప్రజలను ప్రతిపక్షాలను అరెస్టు చేయించి మరీ దానిని ప్రారంభించారని గుర్తు చేశారు. తానే ఆర్డిఓ కార్యాలయాన్ని తీసుకువచ్చానని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు.

## టిజేఎస్ నియోజకవర్గ ఇన్చార్జిగా దర్గయ్య నాయక్

*రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త*



తెలంగాణ జన సమితి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జిగా మండలానికి చెందిన భూక్యా దర్గయ్య నాయక్ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని టీజేఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.

## జూలూరుపాడు మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా ప్రకటించాలి

**- మార్కెట్ సమస్యలపై ఎమ్మెల్యే అభ్యర్థులు స్పష్టమైన హామీలు ఇవ్వాలి**

*జూలూరుపాడు, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు ఉప మార్కెట్‌ను ఏన్కూరు మార్కెట్ యార్డు నుంచి వడగొట్టి శాశ్వత మార్కెట్ యార్డుగా ప్రకటించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డులో కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలూరుపాడులో ప్రతీ ఉప మార్కెట్ రెండవ గుంటూరు మార్కెట్‌గా ప్రసిద్ధి చెందిందని, ఏన్కూరు మార్కెట్‌కు అనుసంధానంగా ఉండటం మూలంగా ఇక్కడ ఎటువంటి సౌకర్యాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, లింగాల వీరభద్రం, పప్పుల జాను, పోతురాజు బోడయ్య, ఇల్లంగి సుందర్‌రావు, భాస్కరరావు, ఇసాక్, మందా లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు అనగా చుంచుపల్లి మండలంలోని పెనగడప, చుంచుపల్లి, రాంపురం గ్రామాల్లో, సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, సింగభూపాలెం, వేపలగడ్డ, గరీబ్‌పేట, లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ, హేమచంద్రాపురం, అనిశెట్టిపల్లి, రేగళ్ల తదితర గ్రామాల్లో మొత్తం 11 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏ రకం ధాన్యానికి రూ.2203, సీ రకం ధాన్యానికి రూ.2183గా ఉంటుందని, రైతులందరి ముందుగా ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం 17 వచ్చిన తర్వాత ఏఈవో నుంచి టోకెన్ తీసుకొని కొనుగోలు కేంద్రాలకు రావాలని సూచించారు. ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం జిరాక్సు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు, ఫోన్ నంబర్ తీసుకొని రావాలని సూచించారు.

## కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 18 - ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ బలపరుస్తున్న కొత్తగూ డెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వ రరావు విజయాన్ని కాంక్షిస్తూ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మీ ద్వారా మహిళకు రూ.3 వేలు సాయం, గ్యాస్ సిలిండర్ రూ.400కే కావాలంటే బీఆర్ఎస్ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమ, రజిని, రాధిక, శైలజ, శ్రీలత, మేఘన, సుభద్ర, సీతమ్మ, సరోజిని, రాణి, ఉమ, జ్యోతి, లక్ష్మీ, దేవి, పావని, నళిని, నాగమణి, విజయ, అహ్మద్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, కొండలరావు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి ఇంటింటి ప్రచారం



మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 15,16వ వార్డులలో పర్యటించి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటి పథకాలను గడపగడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని ఏ గడపను తాకినా ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రచార సమయంలో మహిళలు, పురుషులు, యువతి,యువకులు అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్‌పార్టీకి పూర్తి మద్దతు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో మానుకోటలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ జిల్లా నాయకులు సంపంగి రామచంద్రు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యకులు పల్లపు అశోక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టి సెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురళినాయక్‌ను గెలిపించుకొని సోమ్లతండా రుణం తీర్చుకుంటాం

**-గడపగడపకు ఆరు గ్యారెంటిల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు**



మహబూబాబాద్,నవంబర్18, ప్రభాతవార్త

సోమ్లతండా బిడ్డ డాక్టర్ మురళినాయక్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిపించుకొని సోమ్లతండా రుణం తీర్చుకుంటామని సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, మహిళ నాయకురాలు లకావత్ పద్మలు అన్నారు. శనివారం గడపగడపకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ మురళినాయక్ కుటుంబం వారి ముత్తాత నుండి నేటి తరం వరకు ఈ తండాకు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని అందుకు బహుమతిగానే కాంగ్రెస్‌పార్టీ మురళినాయక్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నేడు భూకబ్జాలు చేస్తూ పదేళ్లుగా పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర లచ్చిరాం, ఎంపిటిసి భూక్య రాంచందర్, విద్యార్థి జెఎసి నాయకులు సురేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి





గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:

ఈనెల30న జరుగనున్న అసెంబ్లి ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని ఓటువేయాలని ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిడిఓ రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. ఓటుహక్కును అవగాహనపై మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల, పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి నెహ్రూసెంటర్‌కు చేరుకొని ఓ టు హ క్కు సద్వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి ఓటును ఎన్నికల్లో ఎటువంటి ప్రలోబాలకు లోనుకాకుండా ఓటును వినియోగించుకో వాలన్నారు. ఓటరును ఎటువంటి ఒత్తిడి గాని, ప్రలోభాలకు గురిచేయాలని ఎవరైనా ప్రయత్నిస్తే హెల్ప్‌లైన్ ద్వారా ఎలక్షన్ అధికారులకు పిర్యాదు చేయవచ్చని సూచించారు. ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును సక్రమంగా వినియోగించుకొని ఓటువేయాలని, సరియైన ఓటుద్వారా సరియైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని, ఓటును సద్వినియోగం చేసుకొనే విధానం, తగిన సమాచారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, పోలీస్‌సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు, ప్రభుత్వ ప్రవేటు ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థులు, తదితరులున్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి: ఏసిపి



కొణిజర్ల,నవంబర్18,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లి ఎనిననకలను ఎన్నికల కమీషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపదనయంలో శనివారం తీగలబంజర, రత్నాపురం, అల్లిపురం, సింగరాయపాలెం, గుబ్బగుర్తి తదితర గ్రామాల్లో స్థానిక వైరా ఏసిపి రెహమాన్, సిఐ ఎన్.సాగర్, కొణిజర్ల ఎస్సై శంకర్‌రావు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలిసి పోలీస్ కవాతు నిర్వహించారు. ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ ఈ నెల30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి రాగ ద్వేషాలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని,



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఖోఖో క్రీడల్లో ఎల్లంపేట జట్టుకు ద్వితీయస్థానం



మరిపెడ, నవంబర్18, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో 17వ తారీఖున హైద్రాబాద్‌లో జరిగిన సబ్‌జూనియర్ పోటీలో భాగంగా వరంగల్‌జిల్లాలోని ఎల్లంపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న ఉర్లుగొండ స్పందన జట్టుకు తృతీయస్థానం లభించిందని పాఠశాల హెచ్ఎం. భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా అద్యాపక బృందం ఆమెను శాలువాతో సన్మానించి మెమొంటోతో అభినందించారు. అనంతరం హెచ్.ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో దేహదారుడ్యంతో పాటు స్నేహ సంబందాలు మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాంబాబు, అద్యాపక బృందం నాగరాజు, మంగు, వీరేందర్, శోభ, రమేష్, మధుకర్, ఐలయ్య, షమీ, సుల్తానా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో కర్నాటకమంత్రి శివరాజ్ ఎస్ తంగిడిగి ప్రచారం



మహబూబాబాద్, నవంబర్18, ప్రభాతవార్త

మహబూబాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్‌గా వచ్చిన కర్ణాటక రాష్ట్ర సాంఘిక సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ ఎస్ తంగిడిని శనివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్‌లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులపై అతనితో సమీక్షించారు. వారి వెంట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పాటించని దేవాదాయ శాఖకు జరిమానా

కారేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త :

ఇటీవల దసరా జాతర ఉత్సవాల సందర్భంగా ఉసిరికాయలపల్లి పంచాయితీ పరిధిలో గల కోటర్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో భారీ స్థాయిలో పారిశుద్ధ్యం నెలకొన్న సంబంధిత దేవాదాయ శాఖ పట్టించుకోకపోవడంతో గ్రామ పంచాయితీ రూ. 25వేలు జరిమానా విధించింది. ఈ విషయమై ఉసిరికాయలపల్లి గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ.... ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయం వద్ద దసరా సందర్భంగా జాతర జరిగిందని, జాతర అనంతరం వ్యర్ధాలను తొలగించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపై ఉందన్నారు. వ్యర్ధాలు తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని పలుమార్లు చెప్పామని, జాతర ముగిసి సుమారు 20రోజులు గడుస్తున్నా దేవాదాయ శాఖాధికారులు పట్టించుకోకపోవడంతో దేవాదాయ శాఖకు రూ. 25వేలు జరిమానా వేశామన్నారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోతే కఠిన చర్యలు వేస్తామని హెచ్చరించారు. జరిమానాకు సంబందించిన రశీదును దేవాదాయ శాఖ సిబ్బంది మోహన్‌కు అందించినట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

# కేసీఆర్ వస్తేనే భవిష్యత్ బాగుంటుంది

## దయన్నను లక్ష మెజార్టీతో గెలిపించాలి

తొర్రూరు,నవంబర్ 18,ప్రభాతవార్త

కేసీఆర్ వస్తేనే మన భవిష్యత్ భాగుంటుందని పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దయన్నను లక్ష మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు ప్రజలను కోరారు. శనివారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులల్లో మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. మనకు కష్టాలు తెచ్చిపెట్టిన కాంగ్రెస్ కావాలా? భాదలు తీర్చిన బిఆర్ఎస్



కావాలో ప్రజలు తెల్చుకోవాలని కోరారు. తొర్రూరు మున్సిపాలిటీని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచామని అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించామని దయాకర్‌రావు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారని ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే సేవ చేసి అండగా ఉంటామని తెలిపారు. కరోనా కష్టకాలంలో ట్రస్ట్ ద్వార ఆదుకున్నామని మహిళలకు కుట్టుమిషన్ అందజేస్తూ ట్రెనింగ్ ఇప్పించామని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. దయన్న ప్రజల మనిషి అని కావున ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని నియోజకవర్గంను మరింత అభివృద్ధి జరగాలంటే మీ దయన్ననే మరొసారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వివిధ వార్డులోని బిఆర్ఎస్ కార్యకర్త అలియమ్మ, ఇందిరలు అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉషాదయాకర్‌రావు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి శ్రీనివాస్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, రైతుబంధు జిల్లా మెంబర్ రామసహాయం కిషోర్ రెడ్డి, పొనుగోటి సోమేశ్వరరావు, జలగం శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీని కాంక్షిస్తూ ప్రసాద్‌రెడ్డి ముమ్మర ప్రచారం

తిరుమలాయపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త

కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీని కాంక్షిస్తూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి శనివారం రాత్రి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణతండా, బలరాంతండా, బాలాజీనగర్‌తండా, బీసరాజుపల్లితండా, ఎదుళ్ళచెరువు పలు గ్రామాలలో గడపగడపకు వెళ్ళి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫోస్టోలో మహిళలు, వృద్దులు, నిరుపేదలు, నిరుద్యోగులు, రైతులు, కౌలు రైతుల కోసం 6గ్యారంటీలను పొందుపరిచినట్లు తెలిపారు. అర్హులందరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ బెల్లంశ్రీనివాస్, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడా మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఐఎన్‌టీయుసీ జిల్లా బాధ్యులు కొత్తా సీతారాములు, నాయకులు రామసహాయం, అరవిందరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అవోక్, వేదుళ్ళ సర్పంచ్ బైరు మౌనిక, మహేష్, కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు జాల కిరణ్, బాల నాగేశ్వరరావు, దూదిమెట్ల వెంకట్, సీపీఐ మండల స్థాయి కార్యదర్శి చీమ రామకృష్ణ, ఎంపీటీసీ భూక్యా శాంతమోహన్, వైఎస్‌ఆర్ టీపీ నాయకులు పాల్గొన్నారు.

# యాదవ్ అమర జవాన్ల పేరుతో అహీర్ రెజిమెంట్ ఏర్పాటు చేయాలి



## -వారి స్మారకార్థం మ్యూజియం ఏర్పాటు చేయాలి
## -యాదవ్ అమర జవాన్ల రేజింగ్లా డే కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:

యాదవ అమర జవాన్ల త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు పోవాలని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యాదవ్ మహాసభ యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. 1942 నవంబర్ 18న చౌనీయులు భారత్‌లోకి చేసిన అక్రమ చొరబాటును సాహసోపేతంగా తిప్పి కొట్టి అమరులైన 114 మంది యాదవ్ అమర జవాన్లకకు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకుంటూ శనివారం రే జంగ్లా డేను ఖమ్మంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ.. చైనీయులు చొరబాటు సమయంలో యాదవ్ అమర జవాన్లు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, త్యాగం అజరామం అన్నారు. వారి సేవలు, దేశ భక్తిని గుర్తించి, అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక పరం వీర్ చక్ర, ఒక మహవీర్ చక్ర, 8 సేవా పతకాలను అందించి సత్కరించిందన్నారు. అయితే అంతటి త్యాగాల గురించి, రేజింగ్లా యుద్ధం గురించి చరిత్రలో కనీసం ఒక్క పుట కూడా లేకపోవడం బాధ కలిగిస్తుందని అన్నారు. ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించి, దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ్ అమర జవాన్ల చరిత్ర ఇప్పటికీ చాలా మందికీ తెలియదని చెప్పారు. యాదవ్ అమర వీరుల చరిత్రని ఏ పాఠ్య పుస్తకంలోనూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, తగు చర్యలు తీసుకొని, యువతలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని చిత్తారు సింహాద్రి యాదవ్ కేంద్రాన్ని కోరారు. రేజింగ్లా యుద్ధాన్ని గుర్తించి, యాదవ్ అమర జవాన్ల స్మృతియార్థం ప్రత్యేక మ్యూజియాన్ని ఏర్పాటు చేసి, రేజింగ్లా డేను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, అహీర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలని యాదవ్ మహాసభ తరపున కోరారు. యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సంఘం నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు యాదవ్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, వాకధాని కోటేశ్వరరావు యాదవ్, పొదిల సతీష్ యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్, పొదిల భూపతి యాదవ్, కనకబండి విజయలక్ష్మి యాదవ్, రేఖా మురళి యాదవ్, ఇమ్మడి రామారావు, రాగం బాబు యాదవ్, పంపు మురళి తదితరులు పాల్గొని యాదవ్ అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు.

## తొర్రూరు వార్త

# గురుకులంలో గ్రంధాలయ వారోత్సవాలు

నెల్లికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ప్రిన్సిపాల్ బి బాగ్యం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాగ్యం మాట్లాడుతూ....ఒక మంచి పుస్తకం వందమంది మిత్రులతో సమానం అన్నారు. అటువంటి పుస్తకాలు కేవలం గ్రంధాయాల్లో మాత్రమే లబిస్తాయని విద్యార్థులు సమయం వృధా చేయకుండా పుస్తక పఠనం చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, గ్రంధాలయ అధికారి శాలిని, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఈడీసీపీఎస్‌పై పెన్షన్ స్కీంపై సమీక్ష

కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (పీఅండ్‌జీఎస్) పదవీ విరమణ పొందబోయే సింగరేణి అధికారులకు అందించే ఈడీసీపీఎస్ పెన్షన్ స్కీంపై జీఎం పర్సనల్ బసవయ్య ఇతర అధికారులతో, ఎల్ఐసీ ప్రతినిధులతో చర్చించారు. శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎల్ఐసీ అందిస్తున్న ఈడీసీపీఎస్ పెన్షన్ సదుపాయం పథకాలు అన్నింటిని కూడా ఒకసారి వివరించడం జరిగిందని, ఈ పథకంలో సింగరేణి సంస్థలో పదవీ విరమణ చేయబోవు అధికారికి ఎల్ఐసీ సంస్థలో ఉన్నటువంటి యాన్యుటీ పథకాలను పదవీ విరమణ తర్వాత వెంటనే తీసుకోకుండా కనిష్టంగా ఒక ఏడాది నుంచి గరిష్టంగా 12 సంవత్సరాల వరకు యాన్యుటీ పథకాన్ని వాయిదా వేసుకోవడం ద్వారా, వాయిదావేయబడిన సంవత్సరాల్లో పొందిన వడ్డీ మనం ముందు యాన్యుటీ కొనడానికి కట్టిన అసలుకు జోడిస్తారని అన్నారు. ఎల్ఐసీ అందిస్తున్న పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎం హెచ్‌ఆర్‌డీ వెంకటేశ్వరరావు, జీఎం సోలార్ జానకీరాం, ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రీజినల్ మేనేజర్ దీపా శివదాసన్, ఎల్ఐసీ అధికారులు జక్కీర్, రామ కృష్ణ, ఏజీఎం పర్సనల్ కే. శ్రీనివసారావు, డీజీఎంలు నారాయణరావు, అజయ్‌కుమార్, మూర్తి, ముకుంద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యం: డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రమంతటా ప్రతీ నెల మూడో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు జరుగుతున్న సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారి పాల్వంచలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీనగర్‌ను సందర్శించారు. పాటశాలలో జరుగుతున్న పీటీఎం సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ద పెట్టి పాఠశాలలో జరిగే ఇలాంటి సమావేశాలకు హాజరుకావడం వల్ల విద్యార్థుల ప్రగతి ఏ స్థాయిలో ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మంచి సత్సంబంధాలు ఏర్పడటం వల్ల పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కవొచ్చని అన్నారు. జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్, ఎంఈవో శ్రీరాంమూర్తి, కాంప్లెక్స్ హెచ్‌ఎం పద్మలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిటి రోడ్లన్నీ ధాన్యం మయం

### ఆరబెట్టేందుకు రైతులు ఆగమాగం

**గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త**




దుక్కి దున్నుడు మొదలు పండిన పంటను అమ్ముకునే వరకు రైతు పడే కష్టాలకు తరాలు మారినా తెర పడడం లేదు. వ్యవసాయాభివృద్ధికి నూతన సాంకేతిక విధానాలు, కొత్త ఒరవడితో యాజమాన్య పద్ధతులు ఆవిష్కృతమవుతున్నా రైతులకు మాత్రం పొలం దాటి రోడ్లెక్కాల్సిన పరిస్థితి తప్పడం లేదు. మక్క పండించినా, ధాన్యం దిగుబడి వచ్చినా వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి వాటిని సిద్ధం చేయడానికి కూడా కష్టం తప్పడం లేదు. దిగుబడి చేతికందే వరకు ఉండే టెన్షన్ ఒకటైతే పంటను కాంటా వేసే వరకు ఎదురయ్యే టెన్షన్ మరో టైపు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలైనా, సమీపంలోని వ్యవసాయ మార్కెట్లలోలైనా పంటను విక్రయించుకోవాలంటే తగిన నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే. ప్రధానంగా గిట్టుబాటు ధర రావాలంటే తేమ శాతం నిర్దేశించిన స్థాయిలో ఉండాలన్న నిబంధనలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కాంటాలు పెట్టే ముందు మక్కలు, ధాన్యంలో తేమశాతాన్ని తగ్గించుకోవడానికి వాటిని ఆరుబయలు ప్రాంతంలో ఆరబోయడానికి రైతులకు ఎప్పటికప్పుడు తిప్పలు తప్పడం లేదు. ఇందుకోసం ఎలాంటి వనరులు లేక ప్రత్యామ్నాయంగా రోడ్లనే రైతులు ఎంచుకుంటున్నారు. దీంతో మక్కల సీజన్‌లో, ధాన్యం సీజన్‌లో ప్రధాన రోడ్లన్నీ వీటి తోనే నిండిపోవడం ఈ మధ్య అనేక సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాం. ఇటీవల కొనుగోలుదారులు రోడ్లపైనే నేరుగా సరుకు కాంటా కూడా వేస్తున్నారు. మక్కలు, ధాన్యం రోడ్లపై ఆరబెట్టేందుకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. మరోవైపు రోడ్లన్నీ వీటితో నిండిపోవడంతో ఆయా మార్గాలో వేళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కడ ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితిలో ప్రాణాలు అరచేత పెట్టుకొని వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒక విధంగా ఈ వ్యవహారం వాహనదారుల ప్రాణాలతో చెలగాటమేనని చెప్పవచ్చు. రోడ్లపై తమ పంటలను ఆరబోస్తున్న రైతులు రాత్రి, పగలు అక్కడే కాపలా కాయాల్సిన పరిస్థితి ఉంది. దొంగదొర భయం ఒకవైపు..గాలివాన టెన్షన్ మరోవైపు...పోయిన సీజన్‌లో అనుకోని వర్షాలు రైతులతో దోబూచులాడిన విషయం తెలిసిందే. పొద్దంతా కష్టపడి పంటను ఆరబెడితే సాయంత్రం వేళకు ఆకాశంలో మబ్బులు రావడం..భయంతో రైతులు ఆరబెట్టిన మక్కలు..ధాన్యం హడావిడిగా మళ్లీ బస్తాల్లోకి ఎత్తడం లేదంటే టార్పాలిన్లు కప్పి వాన నీటి నుండి కాపాడుకునే ప్రయత్నం చేయడం...ఇలా రైతులు, రైతుల కుటుంబాలవారు పడుతున్న అవస్తలు అనేకం చూసాం కూడా...ప్రస్తుతం వానాకాలం వరి పంట కోతలు ప్రారంభం కావడంతో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు మళ్లీ రోడ్లపైకి చేరుస్తున్నారు. ఏ రోడ్డుపై చూసినా ఆరబెట్టిన ధాన్యమే కనబడుతోంది. వాహనాల రాకపోకలకు అనధికారిక వన్‌వే ప్రయాణంగా మారింది. ఒకప్పుడు కూలీలతో వరి కోయించి మెద పెట్టే క్రమంలో కళ్లాల్లోనే దాదాపు ధాన్యం ఆరిపోయేది. పొలాల నుండి రైతులు నేరుగా ధాన్యం, గడ్డి ఇంటికి చేర్చి ఆ తర్వాత ధాన్యాన్ని మార్కెట్‌కి తరలించేవారు. ఇటీవలి సంవత్సరాలలో వరి కోత యంత్రాలను ఉపయోగిస్తున్న క్రమంలో కోసిన వరిని పచ్చి మీదనే నూర్పిడి చేస్తున్నారు. దీంతో తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని మార్కెటింగ్‌కు అనుగుణంగా రైతులు ఆరబెట్టాల్సి వస్తున్నది. ఇందుకోసం రోజుల తరబడి రోడ్లపైనే ధాన్యంతో మకాం పెట్టాల్సిన ఇబ్బందుల నుండి రైతులు బయటపడలేకపోతున్నారు. ప్రతి సీజన్‌లో రోడ్లపై వాహనదారులు కూడా రాజీ పడుతూ ప్రయాణించడం కూడా తప్పడం లేదు..!

# కాంగ్రెస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు

### కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్

**కేసముద్రం రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం మండ లంలోని అమినాపురం, కల్వల, నారాయణపురం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని త్వరలో జరుగబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాదిం చడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నా రన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 3లక్షల వరకు వడ్డీలేని రుణం, 2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను ఆరు నెలల్లోపు పూర్తిచేస్తామన్నారు. ఇప్పటికైనా యువత మెల్కొవాలని ఆయన సూచించారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని నిరుద్యోగుల పాలిట నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిఆర్ఎస్‌కు తగిన బుద్ది చెప్పాలన్నారు. మేధావులు, విద్యావంతులు తమ కుటుంబంలో బిఆర్ఎస్ పార్టీ కొనసాగించిన రాచరిక పాలన గురించి, మన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ నిరంకుశ పాలన గురించి పూర్తిస్థాయిలో వివరించాలని ఆయన కోరారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెల్లి కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రచారంలో ప్రతి గ్రామంలో వరసలు కలుపుతూ అవ్వ, తాతా, బాబాయి, అన్న, తమ్మి, అక్కా, చెల్లి అంటూ పలకరించి మీ యొక్క అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మీ ప్రాంతపు బిడ్డని అయిన నాకు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## చేసిన అభివృద్ధి పనులే గెలుపుకునాంది



**చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులే మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకునే నాంది పలుకుతాయని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావు పేట రాజీవ్‌నగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులు చేయబోనే పనులు సంక్షేమాభివృద్ధి పనులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు బిఆర్ఎస్ చెంతే ఉంటారన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, కంది కృష్ణచైతన్యరెడ్డి, మాదాసి కుమారస్వామి, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, కుమారస్వామి, గట్ల కృష్ణయ్య, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు మేనిఫేస్టోలో పెట్టడం పట్ల హర్షాతిరేకం

### -టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్

**చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**



ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వివిధ రాజకీయ పార్టీలు తమ మేనిఫేస్టోలో పెట్టడం పట్ల టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలను వారి న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చేందుకు రాజకీయ పార్టీలు సానుకూలంగా ఉండటాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఇందుకు టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో పాటు మరికొంత మంది సంఘ బాధ్యులు ఎంతో కృషి చేశారన్నారు. గతంలో సైతం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సమస్యల పరిష్కారం డిమాండ్ల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. ఇందుకు స్పందించిన రాజకీయ పార్టీలు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వచ్చాయన్నారు. ఇందుకు ఉద్యమ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డికి మరికొంత మంది సంఘ బాధ్యులకు కృతజ్ఞతలు తెలపుతున్నామన్నారు.

## గాధరి కిషోర్‌కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గాధరి కిషోర్‌కుమార్ నవంబర్ 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని శనివారం 7,8వ బూత్ ఇంచార్జ్‌లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచి గోవర్ధన్, కొక్కుల సత్యనారాయణ, ఘనగాని నరసింహా, ఎం.డీ.మున్నీర్, రేగోటి సత్యనారాయణ, యలగందుల అమరేందర్, జాగిలాపురం ఉప్పలయ్య, పెండెం రాజారాం, దండ కిష్టయ్య, పోచం శ్రీనివాస్, ఎం.డీ.అమీర్, ఎం.డీ.అలీముద్దీన్, పసునూరి సురేష్, ఎం.డీ.షాబుద్దీన్, రేగోటి ఉషారాణి, మహేశ్వరం సుజాత, మహేశ్వరం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకోవాలి



*మహబూబాబాద్, నవంబర్18, ప్రభాతవార్త*

ఓటు హక్కును సామాజిక బాధ్యతగా గుర్తించుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. శనివారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద భారత ఎన్నికల కమిషన్ ఆదేశం ప్రకారం నిర్వహిస్తున్న ఓటర్ల చైతన్య అవగాహన స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బెలూన్‌ను కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుహక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని భారత ఎన్నికల కమిషన్ విస్తృత ప్రచారం చేపట్టిందని అందులో భాగంగానే బెలూన్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నదే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉద్దేశంగా పెర్కొన్నారు. ఓటువేయడం సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలన్నారు. ఎన్ని పనులున్నా నవంబర్ 30న స్థానిక సెలవు ప్రకటించినందున ఓటుహక్కు వినియోగించుకొని 100శాతం ఓటింగ్ నమోద య్యేందుకు కృషి చేయాల న్నారు. పట్టణాలలో ఓటింగ్ శాతం తగ్గిందని అది పెంచేందుకు స్వీప్ కార్యక్ర మాలను చేపట్టి ర్యాలీలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరికి అవగాహన పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ సన్యాసయ్య, జిల్లా పంచాయతి అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల నిర్వహణను పకడ్బందీగా చేపడుతున్నాం

**మొదటి పేజి తరువాయి :**



అసెంబ్లి ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల విధుల నిర్వహన తీరును జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్‌లతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్‌ను పటిష్టంగా అమలు పరుచడంలో సివిజిల్ యాప్‌ను వినియో గించుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల వ్యయ ఖర్చులపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటుహక్కు వినియో గించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్న 80 సంవత్స రాలు దాటిన వయో వృద్దులకు, దివ్యాంగు లకు ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం కల్పించా మన్నారు. ఈ నెల 16నుండి 23వరకు ఓటరు స్లిప్‌లను నేరుగా ఓటర్లకే అందజేస్తున్నా మన్నారు. ఓటు హక్కు ఉన్నట్లైతే ఓటరు సమాచార స్లిప్పులతో పాటు 12గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక కార్డును తెచు ్చకొని ఓటు హక్కును వినియో గించుకో వచ్చన్నారు. ఈ నెల 23,24,25 తేదీల్లో హోం ఓటింగ్ చేపడు తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులకు వీల్‌చైర్ అందుబాటులో ఉంచా మన్నారు. పట్టణాలలో ఓటింగ్‌శాతం తక్కువగా ఉండడంతో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్వీప్ విభిన్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తద్వారా ఓటింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు నైతికంగా ఎటుంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రబెల్లి

**రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు**

*తొర్రూరు రూరల్, నవంబర్18, ప్రభాతవార్త*



రాష్ట్ర రాజకీయాల్లో ఓటమి ఎరుగని నేత ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఏకచత్రాదిపత్యంగా పరిపాలిస్తున్న పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ప్రతిరోజు నిత్యం ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలం లోని గుడిబండతండా, నాంచారి మదూరు, వెలికట్టే గ్రామాల్లో ప్రచారంలో మాట్లా డుతూ.. తాను చేసిన అభివృద్దిని చూసి ఓటు వేయాలని గత ఎన్నికల కంటే ఈసారి అధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. ఇటీవల జరిగిన కేసిఆర్ సభలో నియోజకవర్గానికి 10వేల ఇళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి హామి ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే 24గంటల ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి సాయం అందించిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రైతుబంధు, దళిత బందు, బిసి బంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, కంటివెలుగు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇతర రాష్ట్రాలో అసలే లేనటువంటి పథకాలు చాలా తెచ్చుకు న్నామన్నారు. కష్టకాలంలో మీ వెంట ఉన్న దయన్నను కాపాడుతారా లేదంటే ఈరోజు అమెరికా నుండి సూట్‌కేసులలో డబ్బులు తెచ్చుకొని ఓట్లు కొనాలని చూస్తున్న కాంగ్రెస్ వారిని కాపాడుతారా మీరే ఆలోచించు కోవాల న్నారు. ఎన్నికల సమయంలో వలస పక్షుల్లా వారు వచ్చి పోయే వారని కాని మీ దయన్న ఎల్లప్పుడు మీ మధ్యలోనే ఉంటూ ఆపదల్లోనూ, ఆనందం లోనూ తోడుండే వాడన్నారు. నా 40ఏళ్ల రాజ కీయ జీవితంలో నాపై ఎటువంటి అవినీతి మచ్చ లేదన్నారు. రాబోయే రోజుల్లో తండాలను, గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకొని దేశంలోనే ఆదర్శ నియోజక వర్గంగా నిలిపేలా ఆశీర్వ దించా లన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, డైరెక్టర్ వెంకట్ నారాయణ గౌడ్, సర్పంచ్‌లు లకావత్ శోభన యాకుబ్‌నాయక్, పోసాని పుష్పలీల సంతోష్, లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ జరగాలి

*భూపాలపల్లి, నవంబర్18, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ఓటు అనేది రాజ్యాంగం పౌరులకు కల్పించిన గొప్ప వరమని, ఓటు అనే ఆయుధంతో మన భవిష్యత్‌ను మార్చుకోవచ్చుని, ప్రలోబాలకు లొంగని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కు సహకరించాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల తీరును ప్రదర్శించిన ఉపాధ్యాయ బృందంను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు కిషన్‌రావు, రాజగోపాల్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి లక్ష్మన్, ఉపాద్యాయులు హనీఫ్, రవీందర్, బాబురావు, రమణారెడ్డి, వాణి, రమాదేవి, సర్దార్‌సింగ్, వెంకటేశ్వర్లు, రేగూరి సుభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్-2023లో మానుకోట విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక

*మహబూబాబాద్, నవంబర్18, ప్రభాతవార్త*



మహబూబాబాద్‌లో నిర్వహించిన కళా ఉత్సవంలో జిల్లా నుండి ఎ.రంజిత్ జాతీయస్థాయికి ఎంపిక కాగా బి.కృష్ణవేణి, పి.భానుప్రకాశ్‌లు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతులు పొందగా జిల్లా కలెక్టర్ శశాంక శనివారం వారిని అభినందించారు. జిల్లాలోని కొత్తగూడ ఈఎంఆర్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎ.రంజిత్ విజువల్ ఆర్ట్స్ విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైయ్యాడు. క్లాసికల్ పాటల విభాగంలో ఈఎంఆర్ఎస్ కురవి విద్యార్థిని బి.కృష్ణవేణి ద్వితీయ బహుమతి సాదించగా మహబూబాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి భానుప్రకాష్ ఫోక్‌డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాదించారు. రాష్ట్రస్థాయి బహుమతులు సాదించి జిల్లా కీర్తిప్రతిష్టలను పెంచిన విద్యార్థులను అభినందించి శాలువాలతో సత్కరించారు. విద్యార్థుల కళలను ఉపాద్యాయ బృందం ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఎసిజిఈ రాములు, ఎంఎవో అజాద్‌చంద్రశేఖర్, కళా ఉత్సవ కో కన్వీనర్ సామ్సన్ సుధాకర్, గైడ్ టీచర్లు కుమారస్వామి, నవ్యశ్రీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**మొదటి పేజి తరువాయి :**



జిల్లాలో మొత్తం 378 బ్యాలెట్ యూనిట్‌లు, 378 కంట్రోల్ యూనిట్‌లు, 424 వివి ప్యాట్‌లు పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లాలోని ములుగు నియోజకవర్గానికి చెందిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ భాస్కర్, ఈడీఎం దేవేందర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఓ, ఏపీవోలకు రెండవ దశ శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పీఓ, ఏపీవోలకు రెండవ దశ శిక్షణ ఇవ్వ డానికి మాస్టర్ ట్రైనర్స్ సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య వారిని ఆదేశించారు. శని వారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఎన్నికల మాస్టర్ ట్రైనర్స్, మైక్రో అబ్జర్వర్ల, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్‌సెంటర్స్, పోల్‌డే రోజు రిస్క్ మేనేజ్‌మెంట్, సెక్టోరల్ అధికారులకు సంబంధిత ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వడంకోసం తీసుకుంటున్న చర్యల గురించి ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా పీఓ, ఏపీవోలకు రెండవ దశ శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనర్స్ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల నోడల్ ఆఫీసర్లు జడ్పీసీఓ అనిల్‌కుమార్, డీఏవో వినోద్‌కుమార్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సయ్యద్ ఇస్మాయిల్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, మాస్టర్ ట్రైనర్స్ రామరాజు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.